నంది

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

పత్రిక

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 47 | సోమవారం 16 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3

పరమేశ్వరుడికి పాగాలంకరణ

‘టెక్-బయో’లో శక్తి కేంద్రంగా

తెలంగాణ

BioAsia 2026 TechBio Unleashed

AI, AUTOMATION & THE BIOLOGY REVOLUTION

హెచ్ఐసీసీలో 2 రోజుల పాటు నిర్వహణ

50దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు

ఏఐతో లైఫ్ సైన్స్‌సలో మార్పులపై దృష్టి

పాలకులం కాదని ఏనాడో చెప్పాను

‘నేనే రాజు.. నేనే మంత్రి’ని మరోలా అర్థం చేసుకున్నారు

ముఖ్యమంత్రినీ నేనే.. మునిసిపల్ మంత్రినీ నేనే..ఎన్నికల్లో గెలుపోటములకు బాధ్యత నాదేనని అర్థం

మునిసిపల్ ఎన్నికల ఫలితాలు 90 మాకే అనుకూలం

పేదలను పరిపాలనలో భాగస్వాములను చేశాం

దళితుడిని అధ్యక్షా అని మైక్ అడిగేలా పైన కూర్చోబెట్టాం

ప్రభుత్వంలో 30 శాతం పదవులు ఎస్సీలకు ఇచ్చాం

నల్లమలలో 20 ఎకరాల్లో సేవాలాల్ పుణ్యక్షేత్రం

వచ్చే ఏడాది జయంతి వేడుకలు అక్కడే నిర్వహిస్తాం

ప్రతి తండాకు బీటీ రోడ్లు, సోలార్ పంపుసెట్లు మంజూరు

సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

హేరిహేరి... మహాదేవ..!

మహా శివరాత్రిని పు రస్కరించుకున్ని ఆదివా రం శివాలయాలు కిటకి టలాడాయి. ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేసేందుకు ఆల యాల్లో బారులు తీరారు. ధర్మవరం పట్టణంలోని శి వాలయాలతో పాటు చె న్నకేశవ, మార్కండేయ స్వామి, లోనికోట చౌడే శ్వరీ ఆలయాల్లో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. కొత్త పేట ఉమా మ హే శ్వర ఆలయంలో శివపా ర్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కాలభైరవ స్వామి ఆలయంలోనూ పూ జలు చేశారు. శివానగర్ శివాలయం ఆధ్వర్యంలో ఉదయం మడుగుతే రును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇనచార్జ్ హరీశబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, కూటమి నాయకులు లాగారు.

మేం సేవకులం

హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు

కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణ

సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు.

గిరిజన ప్రాంతాల పట్ల

కాంగ్రెస్ నిర్లక్ష్యం

ఐటీడీఏ నిధులతోనే ఏజెన్సీల్లో అభివృద్ధి: బీజేపీ

గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించినా.. సరైన నిధులు విడుదల చేయలేదని విమర్శించారు.

రేపు ఏపీలో బిల్ గేట్స్ పర్యటన

కేంద్రం పరిశీలనకు బీసీ బిల్లు!

కార్యకర్త కష్టాన్ని గుర్తిద్దాం

జాతీయ బీసీ కమిషన్ పరిశీలన అనంతరం సభలోకి

ఉమ్మడి జాబితాలోని అంశం కావడంతో పరిశీలనకు బిల్లు

ఆర్డినెన్స్ ద్వారా లేదా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టం

పార్టీకి లక్షల మెదళ్లను కదిలించేవాళ్లు కావాలి

జనసేన పార్టీ భావజాలం చాలా బలమైనది

అందుకే తమిళనాడు, కర్ణాటక నుంచి ఆహ్వానం

జనసేన రాష్ట్రానికో, ప్రాంతానికో పరిమితం కాదు

యువశక్తి అనే ఇంధనం మీదే పార్టీ నడుస్తోంది

పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం

రూ.2 కోట్లు విరాళం అందించిన అధినేత పవన్

‘పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకొనేవారు క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి. అప్పుడే వారు సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు’ అని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

హంగ్ మునిసిపాలిటీల్లో వేడెక్కిన రాజకీయం

చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై వీడని ఉత్కంఠ

కౌన్సిలర్లను తమవైపు తిప్పుకొనేందుకు యత్నాలు

క్యాంపు రాజకీయాలు, కొనసాగుతున్న బేరసారాలు

పలు చోట్ల కీలకంగా స్వతంత్రులు, ఎక్స్‌అఫీషియోలు

జనగామలో వైస్ చైర్మన్, కారు, 2కోట్ల నగదు ఆఫర్లు

కామారెడ్డిలో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు హస్తం గాలం?

జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్, జీవన్ రెడ్డి వర్గపోరు

పాలకవర్గాలు కొలువుదీరేది నేడే

మునిసిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం

మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక

మేం సేవకులం

'నేనే రాజు.. నేనే మంత్రి' అని తాను చెప్పిన విషయాన్ని కొందరు వేరే విధంగా అర్థం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము పాలకులం కాదని, సేవకులమని, ఈ విషయాన్ని తాను ఏనాడో చెప్పానని తెలిపారు. తాను పాలకుడిగా ఎప్పుడూ ప్రవర్తించలేదని, సేవ చేయడానికే ప్రజలు తనకు అవకాశం ఇచ్చారని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో జరిగిన సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. "ముఖ్యమంత్రి నేనే.. మునిసిపల్ మంత్రిని నేనే. అందుకే ఎన్నికల్లో గెలుపోటములకు నాదే బాధ్యత అని చెప్పాను. మునిసిపల్ ఎన్నికల్లు 90 ఫలితాలు మాకు అనుకూలంగా వచ్చాయి. ఇవి మా పనితీరుకు గీటురాయి. ఈ విషయం కొందరికి అర్థం కాదు. అర్థమైనా స్వీకరించే గొప్ప మనసు వాళ్లకు లేదు. అందుకే సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. పేదలు పాలించకూడదు.. కేవలం మా పిల్లలే రాజ్యాలు ఏలాలి అన్నది కొందరి విధానం. కానీ, నేను పరిపాలనలో పేదలను భాగస్వాములను చేశాను" అని సీఎం రేవంత్ అన్నారు. తనకు అవకాశమిచ్చిన వర్గాలకు సేవ చేయాలన్నదే తన ప్రయత్నమన్నారు. 40 ఏళ్లుగా జటిలంగా మారిన ఎస్సీ వర్గీకరణ సమస్యను తాను పరిష్కరించానని తెలిపారు. ఎన్నికల్లో గెలిస్తే విర్రవీగడం, ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియదన్నారు. 20 ఏళ్లుగా ప్రజల మధ్యే ఉన్నానని, వచ్చే 20 ఏళ్లు కూడా పేదల కోసమే పనిచేస్తానని ప్రకటించారు.

ఎస్సీలకు 30 శాతం పదవులు.. గతంలో ఒక నాయకుడు దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మోసం చేశారని సీఎం రేవంత్ అన్నారు. కానీ, తాను దళితుడిని 'అధ్యక్షా' అని పిలిచి మైక్ అడిగేలా స్పీకర్ హోదాలో పైన కూర్చోబెట్టానని గుర్తు చేశారు. 15శాతం ఉన్న ఎస్సీలకు ప్రభుత్వంలో 30 శాతం పదవులు ఇచ్చామని, నలుగురు మంత్రులు, స్పీకర్ పదవి ఇచ్చి సామాజిక మార్పును తీసుకొచ్చామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం గొప్పతనమని, అంబేద్కర్ ఇచ్చిన ఆయుధమని పేర్కొన్నారు. మిడ్జిల్‌లో తాను జడ్పీటీసీగా పోటీ చేసినప్పుడు తండాల్లోని యువకులు తన విజయంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. తన రాజకీయ ప్రస్థానంలో లంబాడీ సోదరులు అండగా నిలిచార ని, నేడు సీఎం హోదాలో ఉండడం వెనుక వారి అండదండలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో లంబాడీల పాత్ర ఎనలేనిదని, సురేషనాయక్, కవితా నాయక్ ఆత్మబలిదానాలు చేశారని అన్నారు. లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చిరస్మరణీయ క్షేత్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలోని నల్లమల అడవుల్లో ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందుకోసం అచ్చంపేట అటవీ ప్రాంతంలో 20 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించినట్లు తెలిపారు. ఏడాదిలోపు దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేసి వచ్చేసారి జయంతి వేడుకలను అక్కడే నిర్వహిస్తామన్నారు. సంత్ సేవాలాల్ లంబాడీ సమాజాన్ని సన్మార్గంలో నడిపించి అభ్యున్నతి దిశగా తీసుకెళ్లిన మహనీయుడని, ఆయన బోధనలు నైతిక విలువలు, సేవాభావం, సామాజిక ఐక్యతను బలపరిచాయని అన్నారు. గిరిజనులు, తండాల అభివృద్ధి కోసం సీఎం పలు వరాలు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి తండాకు బీటీ రోడ్లు, సోలార్ పంపుసెట్లు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

మిషన్ భగీరథ నీరు అందనిచోట ట్యాంకులు నిర్మించి సోలార్ పంపుసెట్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. గిరిజన విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. చదువే అన్ని హోదాలను తెస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. 100 నియోజకవర్గాల్లో రూ.20 వేల కోట్లతో ఒక్కో చోట 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు.

గిరిజన విద్యార్థులకు స్ఫూర్తి కలగాలనే ఆ వర్గానికి చెందిన అధికారులకు కీలక పోస్టింగ్‌లు ఇచ్చానని, గ్రూప్-1 ఫలితాల్లు 87 ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, సముజ్వల పాల్గొన్నారు.

హంగ్ మునిసిపాలిటీల్లో వేడెక్కిన రాజకీయం

మునిసిపల్ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు నేడు (సోమవారం) ప్రమాణ స్వీకారాలు చేయనున్నారు. అయితే, హంగ్ నెలకొన్న మునిసిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఎవరికి దక్కుతాయి? ఏ పార్టీ అంతిమంగా మునిసిపాలిటీని కైవసం చేసుకుంటుంది? అనే చర్చ తారాస్థాయికి చేరింది. క్యాంపు రాజకీయాలు, కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునేందుకే పార్టీలు చేస్తున్న యత్నాలు, బేరసారాలతో రాజకీయం వేడెక్కింది. ఆయా మున్సిపాలిటీల్లో చాలాచోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య పోటీ నెలకొనగా.. బీజేపీ, స్వతంత్రుల మద్దతు కీలకంగా మారింది. కొన్ని మున్సిపాలిటీల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుడి ఓటుకు ప్రాధాన్యం సంతరించుకుంది. పదవీ ప్రమాణాలకు సమయం దగ్గర పడుతుండగా.. ఆఖరి నిమిషంలో ఏ కౌన్సిలర్ ఏ గట్టున ఉంటారనే ఉత్కంఠ కొనసాగుతోంది.. ఈ నేపథ్యంలో హంగ్ పరిస్థితి ఏర్పడిన పలు మున్సిపాలిటీల్లో నెలకొన్న పరిస్థితి ఇలా ఉంది.

గద్వాల, దేవరకద్రలో కాంగ్రెసకు.. అలంపూర్‌లో బీఆర్ఎసకు క్లియర్

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఐదు మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడగా ఇందులో గద్వాల, దేవరకద్ర మున్సిపాలిటీల్లో కాంగ్రెసకు లైన్ క్లియర్ అయ్యింది. అలంపూర్‌ను బీఆర్ఎస్ కైవసం చేసుకోనుండగా.. నారాయణపేట, అమరచింతలో మాత్రం ఉత్కంఠ వీడటం లేదు. నారాయణపేటలోని 24 వార్డులకు బీజేపీ 11, కాంగ్రెస్ 7, ఎంఐఎం 2, బీఆర్ఎస్ 2, ఏఐఎఫ్‌బీ 1, ఓ స్వతంత్ర అభ్యర్థి వార్డుల్లో గెలిచారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ తరపున, ఎంపీ బీజేపీ తరపున ఓటు వేసేందుకు ఎక్స్ అఫీషియో నమోదు చేసుకున్నారు. ఎంఐఎం, ఫార్వార్డ్ బ్లాకు అభ్యర్థులు, ఎక్స్‌అఫీషియో మద్దతుతో కాంగ్రెస్ బలం 11కి చేరింది. ఓ స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్‌అఫీషియో ఓటుతో బీజేపీ బలం 13కి చేరింది. బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెసకు మద్దతిస్తే కాంగ్రెస్ బలం కూడా 13కి చేరుతుంది. దీంతో ఇక్కడ ఏం జరుగుతుందనే ఆసక్తి కొనసాగుతోంది. అమరచింతలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎసకు చెరో మూడు, సీపీఎంకు ఒకటి చొప్పున వార్డులు దక్కాయి. కాంగ్రెసకు సీపీఎం మద్దతుతోపాటు మంత్రి వాకిటి శ్రీహరి ఓటు ఉండడంతో బలం ఐదుకు చేరింది. ఇంకో అభ్యర్థి మద్దతు అవసరం కాగా క్యాంపు రాజకీయాలు నడుస్తున్నాయి.

కామారెడ్డిలో ఎడతెగని ఉత్కంఠ నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 38 వార్డులు ఉండగా కాంగ్రెసకు 17, ఎంఐఎంకు 12, బీజేపీకి 3, బీఆర్ఎసకి 5 సీట్లు వచ్చాయి. ఓ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. మ్యాజిక్ ఫిగర్ 19 సీట్లు కాగా స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ శిబిరంలో చేరగా.. ఎంఐఎం కూడా హస్తం పార్టీకి మద్దతు పలకనున్నట్లు తెలుస్తోంది. చైర్మన్ పదవి కాంగ్రెసకు, వైస్ చైర్మన్ పదవి ఎంఐఎంకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులు ఉండగా మ్యాజిక్ ఫిగర్ 25 సీట్లు. కాంగ్రెస్ నుంచి 19 మంది కౌన్సిలర్లు గెలుపొందగా స్వతంత్రులుగా గెలిచిన మరో ముగ్గురు హస్తం గూటికి చేరగా బలం 22కు చేరింది. చైర్మన్ పీఠం కావాలంటే మరో ముగ్గురి మద్దతు అవసరంగా బీఆర్ఎస్ తరఫున గెలిచిన 11 మందిలో ముగ్గురిని తమ వైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. బీఆర్ఎస్ కౌన్సిలర్లు హైదరాబాద్‌లోని శిబిరంలో ఉన్నారు. ఆ పార్టీలోని ముగ్గురు కాంగ్రెసతో ఒప్పందం చేసుకున్నారనే ప్రచారం నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీ సంబంధిత కౌన్సిలర్లతో వీడియోలు విడుదల చేయించింది. తాము బీఆర్ఎసలోనే ఉంటామని వారితో చెప్పించింది. దీంతో సోమవారం ఏం జరుగుతుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఇక, ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 49 వార్డులకు గాను ప్రస్తుతం కాంగ్రెస్ కూటమికి 28 మంది సభ్యుల బలం ఉండగా బీజేపీకి ఎక్స్ అఫిషియో సభ్యులతో కలుపుకొని 23 మంది మద్దతు ఉంది. చైర్మన్ పీఠం దక్కాలంటే 26 మంది మద్దతు అవసరం కాగా.. బీఆర్ఎస్, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. అలాగే భైంసా మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం ఎంఐఎం, బీజేపీ పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థితో పాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారారు. ఎంఐఎంను స్వతంత్ర అభ్యర్థులు వ్యతిరేకించడంతో బీజేపీ రెబల్స్ కూటమికి ఇక్కడ ఎక్కువగా అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖానాపూర్ మున్సిపాలిటీలో ప్రధాన పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పరిస్థితి కనిపిస్తోంది.

ఉమ్మడి మెదక్‌లో మూడు చోట్ల బీజేపీకి పట్టు

ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితి ఏర్పడగా ఇందులో మూడు చోట్ల చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే అంశం బీజేపీ మద్దతుపై ఆధారపడి ఉంది. నర్సాపూర్‌లో 15 వార్డులకు కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 4 స్థానాల్లో గెలుపొందాయి. ఇక్కడ బీజేపీ కీలకంగా మారగా.. తమకు చైర్మన్ పదవి ఇస్తే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతామని ఆ పార్టీ కౌన్సిలర్లు షరతు పెట్టారు. మెదక్‌లో 32 వార్డులకు కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, బీఎస్పీ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. ఇక్కడ మ్యాజిక్ ఫిగర్‌కు 17 స్థానాలు కావాలి. బీఎస్పీ అభ్యర్థి కాంగ్రెసలో చేరగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎక్స్ అఫీషియో ఓటుతో ఆ పార్టీ బలం 16కు చేరింది. మరో ఓటు కోసం బీజేపీ అభ్యర్థిని అడుగుతున్నారు. బీఆర్ఎస్ కూడా ఇద్దరి మద్దతు కోసం బీజేపీతో సంప్రదింపులు జరుపుతోంది. ఇక్కడ కూడా చైర్మన్ పదవి ఇస్తే మద్దతు ఇస్తామని బీజేపీ సభ్యులు షరతు పెట్టారు. ఇస్నాపూర్‌లో 26 వార్డులకు కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, స్వతంత్రులు నలుగురు గెలిచారు. ఓ బీఆర్ఎస్ కౌన్సిలర్, ఇద్దరు స్వతంత్రులు ప్రస్తుతం కాంగ్రెస్ శిబిరంలో ఉండగా బలం 13కు చేరగా మరొకరి మద్దతు అవసరం. మరోపక్క బీఆర్ఎసలో 11 మందితోపాటు ఇద్దరు స్వతంత్రులు ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎసకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఎక్స్ అఫీషియో ఓటు ఉండడం కలిసి రానుంది. అయితే, బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు తన ఓటును ఇక్కడే వినియోగించుకుంటున్నందున ఆయన నిర్ణయం కీలకం కానుంది. ఇక, జిన్నారంలో 20 స్థానాలకు బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 6, బీజేపీ 4, ఇద్దరు స్వతంత్రులు గెలిచారు. ఇక్కడ కూడా చైర్మన్ పదవి తమకు ఇస్తే మద్దతిస్తామని బీజేపీ సభ్యులు షరతు పెట్టారు. జహీరాబాద్‌లో 37 స్థానాలకు కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 3, ఎంఐఎం 2, స్వతంత్రులు ముగ్గురు గెలిచారు. ఇక్కడ మ్యాజిక్ ఫిగర్ దక్కాలంటే 19 మంది అవసరం. బీఆర్ఎసకు ఎమ్మెల్యే మాణిక్‌రావు ఓటు ఉండగా బీజేపీ మద్దతు కోసం యత్నిస్తున్నారు. కాంగ్రెసకు వచ్చిన 14 సీట్లు, ఇద్దరు ఎంఐఎం అభ్యర్థులు, ముగ్గురు స్వతంత్రులతోపాటు జహీరాబాద్ ఎంపీ సురేశ్‌షెట్కార్ ఓటుతో వీరి బలం 20కి చేరనుంది. కానీ ఒక స్వతంత్ర అభ్యర్థి అటుఇటైతే పరిణామాలు మారతాయి.

జగిత్యాలలో కాంగ్రెస్ వర్గపోరుతో టెన్షన్ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో 30 వార్డులకు గాను కాంగ్రెసకి 10, బీఆర్ఎసకి 12, బీజేపీకి 4, ఫార్వర్డ్‌బ్లాక్‌కు1, ఇండిపెండెంట్లకు 3 స్థానాలు వచ్చాయి. మ్యాజిక్ ఫిగర్ 16 కాగా.. బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్, స్వతంత్రుల మద్దతు కాంగ్రెస్, బీఆర్ఎసకు అనివార్యమైంది. దీంతో క్యాంపు రాజకీయాలకు తెరలేవగా.. ముగ్గురు ఇండిపెండెంట్లు, ఓ ఫార్వర్డ్ బ్లాక్, ఓ బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను కాంగ్రెస్ తమ వైపు తిప్పుకుంది. బీఆర్ఎస్, బీజేపీ నుంచి మరో ఇద్దరి మద్దతు కోసం కాంగ్రెస్ సంప్రదింపులు జరుపుతోంది. జమ్మికుంటలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య చర్యలు జరుగుతున్నట్లు తెలిసింది. రెండు పార్టీలు రెండున్నర సంవత్సరాల చొప్పున అధికారంలో ఉండాలా ? లేక ఒకరు చైర్మన్, ఒకరు వైస్ చైర్మన్ పదవిని తీసుకోవాలా అనే విషయంలో చర్చలు చేస్తున్నట్లు సమాచారం. జగిత్యాలలో 50 వార్డులు ఉండగా కాంగ్రెస్ 23 స్థానాల్లో, బీజేపీ 6, బీఆర్ఎస్ 4, ఎంఐఎం 2, స్వతంత్రులు 15 మంది విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీకి అధిక స్థానాలు ఉన్నప్పటికీ ఆ పార్టీ కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోవడంతో మ్యాజిక్ ఫిగర్ 26ను అందుకోవడంపై ఉత్కంఠ నెలకొంది.

హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు. గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.

హరహర... మహాదేవ..!

అనంతరం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభించిన రథోత్సవంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కదిరి పట్టణంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా ని ర్వహించి, అమ్మవారు, స్వామి ఉత్సవ విగ్రహాలను తిరువీధుల్లో పల్లకిలో ఊరేగించారు. కొత్తచెరువు మండలంలోని నాగులకనుమ, మరువ ఆంజనేయస్వామి ఆలయాల్లో శివ పార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వి హించారు. అమడగూరు, గాండ్లపెంట, నల్లచెరువు, నల్లమాడ తదతర మండలాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనకల్లు మండలపరిధిలోని కనసానివారిపల్లి సమీపంలోని కనుమలో భైరానిగుట్ట వద్ద వెలసిన భైరవస్వామిని ఆర్డీవో వీవీఎస్ శర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

'టెక్-బయో'లో శక్తి కేంద్రంగా తెలంగాణ

గ్లోబల్ టెక్-బయో రంగంలో తెలంగాణను పవర్ హౌస్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'బయో ఏషియా 2026' సదస్సును నిర్వహించనుంది. రాజధానిలోని హెచ్‌ఐసీసీలో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే ఈ సదస్సులో సుమారు 50 దేశాల నుంచి మూడు వేల మంది ప్రతినిధులు పాల్గొననున్నారు. హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాలపై ప్రపంచంలోనే అతిపెద్ద సదస్సుగా బయో ఏషియాకు గుర్తింపు సంతరించుకుంది. 'టెక్-బయో అన్‌లీష్డ్: ఏఐ, ఆటోమేషన్-బయాలజీ రివల్యూషన్' అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించనున్నారు. బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఫార్మా రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సంస్థల అధిపతులు, సీఈవోలు, ప్రతినిధులు, నిపుణులు, ఆవిష్కర్తలు చర్చలు, సమావేశాల్లో పాలుపంచుకుంటారు. ప్రధానంగా ఈ రంగాల్లో పురోగతి, కృత్రిమ మేధ (ఏఐ)తో వచ్చిన మార్పులపై చర్చలు జరగనున్నాయి. కొత్త ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, దేశ విదేశాల సహకారం విషయంలో ఈ సదస్సు తెలంగాణకు ఉపయోగపడనుంది. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాకు చెందిన క్యాన్సర్ జీన్ థెరపీ నిపుణులు బ్రూస్ ఎల్ లెవిన్, అమ్జెన్ సంస్థ సీఎసవో హోవర్డ్ వై చాంగ్, జర్మనీకి చెందిన మిల్టెనీ బయోటెక్ వ్యవస్థాపకులు స్టెఫాన్ మిల్టెనీ, సానోఫీ సంస్థ ఈవీపీ మాడలీన్ రోచ్ వంటి ప్రముఖులు సదస్సులో కీలక ప్రసంగం చేయనున్నారు. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్ కూడా హాజరుకానున్నారు. 'ఫార్మా-బయోటెక్ భవిష్యత్తు' అంశంపై జరిగే సమావేశంలో డాక్టర్ రెడ్డీస్, జైడస్, బయోకాన్, సిప్లా వంటి భారతీయ ప్రముఖ సంస్థల సీఈవోలు పాల్గొననున్నారు. నోవార్టిస్, రోష్, నోవో నార్డిస్క్, మెడ్‌ట్రానిక్, మెర్క్, అస్ట్రాజెనెకా వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో ప్యానల్ చర్చలు జరుగుతాయి. దావోస్ సదస్సులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మలితరం లైఫ్ సైన్సెస్ విధానాన్ని ఆవిష్కరించి రాష్ట్రాన్ని ఆ రంగంలో ప్రపంచంలోని ప్రముఖ క్లస్టర్లలో ఒకటిగా నిలిపిందని, తద్వారా పెట్టుబడుల విస్తరణను వేగవంతం చేసిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

గిరిజన ప్రాంతాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా అందిస్తున్న నిధులతోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతోందని స్పష్టం చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడారు. సేవాలాల్ జీవితం బీజేపీ సిద్ధాంతాలకు దగ్గరగా ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడే దేవుడిగా సేవాలాల్ మహారాజ్‌ను గిరిజన సమాజం భావిస్తుందని తెలిపారు. ట్రైబల్ కమిషన్, ప్రత్యేకంగా ట్రైబల్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు వంటివి మోదీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలన్నారు. ములుగులో సమ్మక్క-సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుతో గిరిజన ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు మెరుగుపడ్డాయని వివరించారు.

కేంద్రం పరిశీలనకు బీసీ బిల్లు!

ఎన్నికల హామీ మేరకు బీసీలకు రక్షణ చట్టం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. జాతీయ బీసీ కమిషన్ పరిశీలనకు పంపిన అనంతరం కేంద్రం అనుమతితో అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీల తరహాలోనే రాష్ట్రంలో బీసీలకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం ప్రతిపాదించిన చట్టానికి బీసీ నేతలు, నిపుణులతో చర్చించి, మంత్రివర్గ ఉపసంఘం నియమించి ముసాయిదా సిద్ధం చేసింది. బీసీలపై దాడులకు పాల్పడితే ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా నిబంధనలు రూపొందించింది. ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో ఉన్న ముసాయిదాను అక్కడినుంచి క్యాబినెట్ ముందుకు, ఆ తర్వాత అసెంబ్లీ ఆమోదానికి పంపాలని భావించారు. అయితే న్యాయకోవిదుల సూచనల మేరకు బిల్లును ఢిల్లీలోని జాతీయ బీసీ కమిషన్ పంపి, పరిశీలన అనంతరం అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. (నంది పత్రిక):ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డి పర్యటన విజయవంత ము చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ, ఇఛార్జీ & టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య నంద్యాల ఇంచార్జ్ పుల్లయ్య, 18-02-26న ఉదయం 10గంటలకు గోసుపాడు మండలము, కాండ్లపల్లె గ్రామము నందు రచ్చబండ జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలొ షర్మిల రెడ్డి మరియు నంద్యాల డీసీసీ, ఏఐసీసీ మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్, మద్దిలేటి, మొదలగు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ 2004సంవత్సరం లో అనంతపురం జిల్లా బండ్ల మెట్ట ప్రాంతంలో మహాత్మ గాంధీ గ్రామీణ పథకము ఆనాటి ప్రధాని డాక్టర్ మన్ మోహన్ సింగ్ శ్రీమతి సోనియా గాంధీ ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగతవైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిన విషయం తెలిసిందే ఇప్పుడు ఉన్న కేంద్రప్రభుత్వం ఈ పనికి ఆహారపథకాని రద్దు చేసి గాంధీ నీ చంపిన గాడ్సే పేరు మార్చినందుకు నిరసన గా ఈనెల రెండ తేదీన అదే బండ్ల పల్లె గ్రామము నుండి నిరసన కార్యక్రమంలో భాగంగా కామినేని పల్లె గ్రామంలో రచ్చబండ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో. నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చాకలి పుల్లయ్య పట్టణ ఉపాధ్యక్షులు హమీదు అబ్రహం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ భట్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలను తీవ్రంగా నిరుత్సాహపరిచిన బడ్జెట్

-సన్నల సాయిరాం రెడ్డి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. (నంది పత్రిక):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్యమైనటువంటి హామీలకు ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు లేకపోవడం చాలా బాధాకరం అని సన్నల సాయిరాం రెడ్డి అన్నారు.1.ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ లకు ప్రతినెలా 1500 రూపాయలు దాదాపుగా రెండు కోట్ల మంది మహిళలు ఈ పథకం కోసం ఎదురుచూపులు.2.50సంవత్సరాలు పైబడి న ఈసీఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రతినెల 4000 పింఛన్ కోసం దాదాపుగా 20 లక్షల మంది ఎదురుచూపులు3. 20లక్షల మంది యువకులు ఉద్యోగం లేదా ఉద్యోగ ప్రతి కోసం వేచి ఉన్నారు.4. కాపునిక్షేమం కోసం 30000కోట్లు ప్రతి సంవత్సరం కేటాయిస్తారని హామీ ఇవ్వడం జరిగింది కేటాయింపులు లేవు 5. బిసి సంక్షేమం కోసం 30000 కోట్లు హామీ ఇవ్వడం జరిగింది ఎటువంటి కేటాయింపులు లేవు6. ప్రభుత్వ ఉద్యోగస్తులకు పి ఆర్ సి ఐ ఆర్ డి ఏ లు పూర్తిగా చెల్లిస్తామని చెప్పారు కేటాయింపు లేవు7. పారిశ్రామికవేత్తలకు రాయితీలు లేవు.8. పెట్రోల్ డీజిల్ ధరల తగ్గింపు లేవు.9. కరెంటు బిల్లు తగ్గింపు లేదు 10. కార్మికుల సంక్షేమ బోర్డు లేదు.11. పెళ్ళికానుక లేదు 12. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ లేదు .13. చనిపోయిన వారికి బీమా లేదు .14. పొదుపు సంఘా ల వ్యాపారాలకు వడ్డీ లేని రుణం ప్రోత్సాహం లేదు 15. రైతులకు ప్రతి సంవత్సరం 20000 లేదు.16. రైతులకు ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ గిట్టుబాటు ధర లేవు 17. ప్రాజెక్టుల నిర్మాణానికి సరైన కేటాయింపులు లేవు 18. ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యం 19. విద్యార్థుల అభియంబర్స్మెంట్ నిధులు కేటాయించలేదు 20. విదేశీ విద్యకు నిధుల కేటాయింపు లేదు 21. సంక్షేమ వసతి హాస్టళ్లకు సరైన నిధులు లేవు 22. గృహ నిర్మాణానికి కేటాయింపులు లేవు 23 ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు లేవు .ఈ విధంగా కుటుంబ ప్రభుత్వం ఇంకా అనేకమైనటువంటి సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత వాటర్ నీటిని విస్మరించడం చాలా బాధాకరం అన్నారు.

నంద్యాల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలి: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక) తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం మరియు ప్రాణవాయువు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు పేర్కొన్నారు. ఆదివారం నాడు నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే ఉండి నడిపించిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

వై.ఎస్ షర్మిల రెడ్డి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

-ఏఐసీసీ మెంబర్ జె. లక్ష్మి నరసింహ యాదవ్

కర్నూలు ప్రతినిధి. ఫిబ్రవరి 15. (నంది పత్రిక):ఈ నెల 17, వ తేదీన కర్నూల్ జిల్లా కొడుమూరు నియోజకవర్గం నందలి గార్లేయపురం గ్రామం లో సాయంత్రం 4 గంటలకు వైస్ షర్మిలా రెడ్డి యాత్ర ఉంటుందని అలాగే 18వ తేదిన నంద్యాల జిల్లాలో కానాలపల్లి గ్రామములో ఉదయం 10 గంటలకు వై ఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చ బండ కార్యక్రమం జరుగు తుందని,అదేరోజు సిరివెళ్ల పట్టణములో సాయంత్రం 5 గంటలకు ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర జరుగుతుందని ఏఐసీసీ కాంగ్రెస్ నాయకులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ తెలియ చేశారు. లక్ష్మినరసింహ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రతో ఉన్నదని తెలిపారు.పేదల ఉపాధి పై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని,ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు గ్రామ గ్రామంలో, ఉద్యమ రూపంలో పోరాటం చేయాలని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర చేపడుతున్నట్లు తెలియజేశారు. కావున ఉపాది హామీ పరిరక్షణ యాత్రను కాంగ్రెస్ అభిమానులు,కార్యకర్తలు, నాయకులు, వైస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు,వైస్ షర్మిలా రెడ్డి అభిమానులు జయప్రదం చేయాలని ఏఐసీసీ సభ్యులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.

కురువంశ నిత్యాన్న దాన సత్రం అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది....

నంది పత్రిక గడివేముల కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు.....అఖిల భారత కురువంశ నిత్యాన్న దాన సత్రం అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 56 గదులను 100 గదుల నిర్మాణం కోసం కావాల్సిన అనుమతుల విషయం లో పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ బస్థిపాటి నాగరాజు తెలిపారు.శివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆదివారం శ్రీశైలం చేరుకున్నారు. దర్శనం తర్వాత ఆయన కురువ సంఘ సత్రం చేరుకున్నారు. కురువ సంఘం సత్రం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి 4 వ రోజు అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు.సత్రం లోని సదుపాయాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు.గత 4 రోజుల నుండి రోజుకు దాదాపు 8,000 మందికి పైగా ఉచిత భోజనం అందిస్తున్న విషయం తెలిసి ఆశ్చర్య పోయారు.అన్నదాన కార్యమాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని ఆయన కోరారు.తర్వాత సత్రం ఆవరణ లో ఆంధ్ర,తెలంగాణ నుండి వచ్చిన భక్తులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడారు. కర్నూలు జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కురువ సంఘం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ తెలిపారు. కురువలు సమాజంలో అన్ని విధాల అభివృద్ధి చెందాలని కోరారు.ముఖ్యంగా మీరు మీ పిల్లల ఉన్నతి కోసం మంచి చదువులు చదివించాలని కోరారు .ప్రభుత్వ సహకారంతో ఎలాంటి పనులు కావాలన్న నేను దగ్గర ఉండి చేపిస్తానన్నారు. గతంలో కూడా కర్నూలు జిల్లా పరిధిలోనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రైతుల సమస్యల పరిష్కారం కోసం గుడిసె శివన్న నన్ను కర్నూలు లో కలవడం జరిగింది. ప్రజా సమస్యలు ఉంటే సంఘాల ప్రతినిధులు తెలుపాలన్నారు.వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రస్తుత ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షులుఎం. కె.రంగస్వామి, సభ్యులు గుడిసె శివన్న కూడా మాట్లాడారు. వీరు ఎంపీ గారి సహకారం కోరడం తో ఆయన పై విధంగా హామీ ఇచ్చారు.నిత్యాన్న దానం కోసం వస్తువులు సేకరించినారని ఎమ్మిగనూరు కు చెందిన అంపయ్య, ఉరుకుందు,వీరన్న లను అభినందించి, ఎంపీ నాగరాజు సత్కరించారు. అదే విధంగా గత 4 రోజుల నుండి అన్నదానం కోసం వంటలు చేసి భక్తులకు,సరఫరా చేసి పూర్తి సేవలు అందించిన పర్ల గ్రామానికి చెందిన,మహానంది,మల్లికార్జున,నాగన్న, రాముడు,జయరాముడు, చిన్న బుడ్డన్న, గోపాల్,రామకృష్ణ, తో పాటు సేవలందించిన వారిని అభినందించి సత్కరించారు.అటు తర్వాత కర్నూలు జిల్లా కురువసంఘం, శ్రీశైల కురువ సత్రం కమిటీ తరుపున ఎంపీ నాగరాజు ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటుగా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు కూడా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో సత్రం ప్రెసిడెంట్ ఎం. కె.రంగ స్వామి,సభ్యులు గుడిసె శివన్నతో పాటు,ప్రధానకార్యదర్శి అల్లూరు వెంకటేశ్వర్లు,కోశాధికారి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మహేష్,ఉప కార్యదర్శి ప్రసాద్, సభ్యులు నాగన్న,నాగశేషులు,శివ,బీరప్ప,తో పాటు, ఆఫీసు సిబ్బంది హరికృష్ణ తిమ్మయ్య,సుబ్బయ్య, ఉభయ రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు.

నందికొట్కూరు ఫిబ్రవరి15(నంది పత్రిక) నందికొట్కూరు పట్టణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజ వీధిలో వెలిసిన అత్యంత పురాతన మహిమానీత్వ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు జరిగిన ప్రత్యేక పూజల కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక కార్యకర్త, వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు కుటుంబ సమేతంగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో స్వామివారి కి అభిషేకాలు అర్చనలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేక పూజల అనంతరం గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ ఆ పరమశివుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విరజిల్లాలని, ప్రతి ఇంటా సౌభాగ్యం వెలువిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి వ్యక్తికి ఆ ఉమా రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు లభించి లోకం శాంతియుతంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15 నంది పత్రిక ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 16 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

స్టేట్ లెవెల్‌లో సత్యసాయి విద్యార్థుల విజయం

నంద్యాల నంది పత్రిక విద్యా రిపోర్టర్ ఫిబ్రవరి 15:- అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సత్యసాయి విద్యార్థి సత్యసాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు విశ్వం ఎడ్యుటేక్ ఆధ్వర్యంలో శనివారం రోజున విజయవాడలోని మన కళ్యాణ వేదికలో నిర్వహించినటువంటి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో వేదిక్ మ్యాథ్ వాల్యూమ్ - 1 విభాగం నందు ఎస్ కార్తీక్ అనే విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం జరిగింది వేదిక్ మ్యాథ్ వాల్యూమ్ - 2 విభాగంలో కే లక్ష్మీ ప్రణీత స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించడం జరిగింది అబాకస్ సీనియర్ లెవెల్ - 1 విభాగంలో సి ఉదయ్ కిరణ్ అనే విద్యార్థి స్టేట్ 4 ర్యాంక్ సాధించడం జరిగింది అబాకస్ సీనియర్ లెవెల్ - 1 విభాగంలో విజువైలేజేషన్ విభాగం నందు ఎస్ సమీర్ కన్సలేషన్ బహుమతి సాధించడం జరిగింది విద్యార్థులు సాధించినటువంటి ఈ ఘన విజయాలపై పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి మరియు మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు మరియు అందుకు సహకరించినటువంటి ఉపాధ్యాయులను ఘనంగా అభినందించడం జరిగింది భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరడం జరిగింది

నంద్యాల సీమలో వెలసిన దివ్యధామం

-నవనందుల కొలువు - భక్తి ముక్తి సోపానం

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. (నంది పత్రిక):

1. ప్రథమ నంది: శ్యామ్ కాల్వ గట్టున కొలువుదీరిన ఆదిదేవుడువిజయనగర వైభవానికి సాక్షీభూతుడుకాశీ కేదారేశ్వరుడే ఇక్కడ లింగరూపుడు దర్శించినంతనే పుణ్యఫలాల ప్రదాత ఈ దేవుడు!

2. నాగ నంది: నంద్యాలలో వెలసిన రక్షకుడు భారీ ఆంజనేయుని అండన ఉన్న నందీశ్వరుడు సర్ప రూపాల నీడన వెలిగే నాగలింగడు భక్తుల కష్టాల తీర్చే కరుణామయుడు!

3. సోమ నంది: చంద్రుడే ప్రతిష్టించిన అమృత లింగం నంది మండల తోవన వెలిసిన శివ రూపం సోమ నందీశ్వరుని దర్శనం మనఃశాంతికి మూలంజన్మ ధన్యం చేసే పరమేశ్వరుని ధామం!

4. శివా నంది: కడమల కాల్వ పచ్చని ఒడిలో ప్రకృతి సుందరం చాళుక్యుల శిల్పకళా వైభవం అనన్య సామాన్యం శివనందీశ్వరుడు, పార్వతీ మాతల కరుణా వీక్షణం వీరభద్రుని తోడై నిలిచే ఈ క్షేత్రం సర్వమంగళకరం!

5. విష్ణు నంది: నల్లమల అడవుల మధ్యన ఏకాంత మందిరంహరిహరాదుల కలయికకు ఇదొక సంకేతంవిష్ణుమూర్తే ప్రతిష్టించిన ఈ లింగ రూపం ప్రకృతి ఒడిలో పరవశించే భక్తజన హృదయం!

6. సూర్య నంది: భాస్కరుడు తపమాచరించి నిలిపిన శివలింగం నందన మహారాజు నిర్మించిన చారిత్రక క్షేత్రంసూర్యకిరణాల వెలుగులో మెరిసే నందీశ్వరుడుఆదిత్యుని సాక్షిగా కొలువున్న లోక రక్షకుడు!

7. గరుడ నంది: మహానంది ముంగిట కొలువైన పురాతన ధామంవైనతేయుడు ప్రతిష్టించిన దివ్య లింగం గరుడ నందీశ్వరుని రూపం అతి పవిత్రం సకల పాపహరణం.. ఈ స్వామి దర్శనం!

8. వినాయక నంది: గణనాథుడే స్వయంగా ప్రతిష్టించిన ఈశ్వరుడు మహానందికి ఈశాన్యాన వెలిసిన దైవం నాగపడగల ఛత్రం కింద పరమశివుని వైభవం వినాయక నంది దర్శనం - పూర్వజన్మల పుణ్యఫలం!

9. మహా నంది: నవనందుల మకుటాయమానం.. ఈ మహానంది జీవనదుల నీటి బుగ్గలతో మురిసే మహానంది శిలాదుని తపస్సు పండిన నంది జన్మస్థలం స్వయంభూ లింగమై వెలిసిన సాంబశివుని కైలాసం! కొప్పుల ప్రసాద్ నంద్యాల

వైభవంగా కుప్పం పబ్లిక్ స్కూల్ 23వ వార్షికోత్సవం

చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక) ఫిబ్రవరి 15 కుప్పం పట్టణం లోని బీసీఎన్ విద్యాసంస్థలు, కుప్పం పబ్లిక్ స్కూల్, కుప్పం జూనియర్ కాలేజ్ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ లాంటి సినిమాలలో నటించిన వెండితెర బాల నటుడు భీమల రేవంత్ పవన్ సాయి సుభాష్ ఆలియాస్ బుల్లి రాజు విచ్చేశారు. బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజు గారు, కుప్పం పబ్లిక్ స్కూల్, కుప్పం జూనియర్ కాలేజ్ చైర్పర్సన్ ఎన్ శాంతా గారు, బి సి ఎన్ గ్రూప్ వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజు , సెక్రటరీ సాగర్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల దేశభక్తి ఆటలు - పాటలు, నృత్యాలు ఆహుతులను అలరించాయి. కుప్పం పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దమయంతి , ఉప ప్రధానోపాధ్యాయురాలు ప్రియ గారు, కుప్పం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుప్రియ , ఉపాధ్యాయులు, పిల్లలకు శుభాకాంక్షలు వారి తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు.

శ్రీశైలంలో ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

తెల్లవారుజామున 2.20 గంటలకు మొదటి దర్శనం ప్రారంభం

భక్తులకు సమగ్ర సదుపాయాలు - 2.50 లక్షల మంది క్షేత్రంలో

పాగాలంకరణకు 7 నుండి 8 వేల మందికి అనుమతి

శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 15 :-(నంది పత్రిక)

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివరాత్రి పర్వదినాన తెల్లవారుజామున 2.20 గంటల నుంచే మొదటి దర్శనం ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా జాయింట్ కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. స్వామివారు, అమ్మవార్ల దర్శనార్థం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, భక్తుల రద్దీ, మౌలిక సదుపాయాల నిర్వహణ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తుల రాక నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడా తలెత్తకుండా సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్ల దర్శనం సంతృప్తికరంగా చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యూ లైన్లలోని చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, క్యూ లైన్లలో ఆరోగ్య సమస్యలు తలెత్తిన వారికి తక్షణ వైద్య సహాయం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పాగాలంకరణ కార్యక్రమానికి దాదాపు 7 నుండి 8 వేల మంది భక్తులను అనుమతించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా శివదీక్షాపరులతో పాటు ఇతర భక్తులకు కూడా అవకాశమివ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. భక్తులందరూ శివనామ స్మరణతో, సమయపాలన పాటిస్తూ దర్శనం చేసుకుని నిండు ఆయురారోగ్యాలతో స్వగ్రామాలకు చేరుకోవాలని జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ఆకాంక్షించారు. శ్రీశైల క్షేత్రంలో ఒక్కరోజు నిద్రిస్తే అనేక యుగాల పుణ్యఫలం లభిస్తుందని విశ్వాసంతో దాదాపు 2.50 లక్షల మంది భక్తులు ప్రస్తుతం క్షేత్రంలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 30 పడకల ఆసుపత్రి, 7 అత్యవసర అంబులెన్సులు విస్తృత తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలు, 30 నీటి ట్యాంకుల ద్వారా టాయిలెట్లకు నిరంతర నీటి సరఫరా అదేవిధంగా 46 కిలోమీటర్ల కాలినడక పాదయాత్ర మార్గంలో గుర్తించిన 13 ప్రదేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, టాయిలెట్లు, వైద్య సహాయం, చలువ పందిళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు ఎక్కువసేపు ఎండలో నిల్చోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం నూతన చైర్మన్‌గా బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య

మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి కృతజ్ఞతలు తెలిపిన ధర్మకర్తల మండలి సభ్యులు

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక)

నంద్యాల పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్‌గా బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులతో కలిసి ఆయన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో దేవస్థాన అభివృద్ధికి బాధ్యతలు అప్పగించినందుకు మంత్రి ఫరూక్ గారికి, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, సభ్యులు వసుంధర దేవి, శివపురం సుబ్రమణ్యం, 12 వార్డ్ కౌన్సిలర్ కండె శ్యాంసుందర్ లాల్,తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త, అడ్వకేట్ గంగిశెట్టి రాజేష్, కుంచపు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో అద్భుతం.. 'రింగ్ ఆఫ్ ఫైర్' భారత్‌లో కనిపిస్తుందా?

2026 సంవత్సరంలో ఖగోళ ప్రియులను అలరించేందుకు ఓ అద్భుతమైన ఘట్టం సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 17న వలయాకార సూర్యగ్రహణం ఏర్పడనుంది. దీన్ని 'రింగ్ ఆఫ్ ఫైర్' (అగ్ని వలయం) అని పిలుస్తారు. ఇది ఆకాశంలో అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించనుంది. అయితే, ఈ అరుదైన ఖగోళ అద్భుతాన్ని భారతదేశంలో వీక్షించే అవకాశం లేదు. ఇది ప్రధానంగా దక్షిణార్ధ గోళంలో, అదీ అత్యంత మారుమూల ప్రాంతంలో మాత్రమే సంపూర్ణంగా కనిపించనుంది.

'రింగ్ ఆఫ్ ఫైర్' అంటే ఏమిటి? సూర్యుడికి, భూమికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుంది. అయితే ఈ గ్రహణం సమయంలో చంద్రుడు తన సాధారణ పరిమాణం కంటే కొంచెం చిన్నగా కనిపించడం వల్ల సూర్యుడిని పూర్తిగా కప్పలేడు. సూర్యుడి మధ్య భాగాన్ని సుమారు 96 శాతం వరకు మాత్రమే అడ్డుకుంటాడు. దీంతో సూర్యుడి అంచులు ఒక ప్రకాశవంతమైన బంగారు వలయంలా కనిపిస్తాయి. దీనినే కంకణాకార గ్రహణం లేదా 'రింగ్ ఆఫ్ ఫైర్' అంటారు. ఈ అగ్ని వలయం గరిష్టంగా 2 నిమిషాల 20 సెకన్ల పాటు కనువిందు చేయనుంది. ఖుజ కాలమానం ప్రకారం ఫిబ్రవరి 17న ఉదయం 07:01 గంటలకు గ్రహణం ప్రారంభమవుతుంది.

ఎక్కడ కనిపిస్తుంది? ఈ సంపూర్ణ 'రింగ్ ఆఫ్ ఫైర్' గ్రహణం అంటార్కిటికా ఖండంలో మాత్రమే స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడి కాంకార్డియా, మిర్నీ వంటి పరిశోధనా కేంద్రాల్లో ఉన్న శాస్త్రవేత్తలు, సిబ్బంది మాత్రమే ఈ అద్భుతాన్ని ప్రత్యక్షంగా చూడగలరు. ఆ ప్రాంతాలు సాధారణ పర్యాటకులకు అందుబాటులో ఉండవు. అయితే, దక్షిణాఫ్రికా, టాంజానియా, జింబాబ్వే వంటి ఆఫ్రికా దేశాలతో పాటు అర్జెంటీనా, చిలీ వంటి దక్షిణ అమెరికా దేశాల్లో పాక్షిక సూర్యగ్రహణం కనిపిస్తుంది. భారతదేశంలో ఈ గ్రహణం సంభవించే సమయంలో సూర్యుడు దిగంతం కింద ఉంటాడు. కాబట్టి ఇక్కడ పాక్షికంగా కూడా గ్రహణాన్ని చూసే అవకాశం లేదు. అయితే, నాసా (చీూూూ) వంటి అంతరిక్ష సంస్థలు ప్రసారం చేసే ఆన్‌లైన్ లైవ్ స్ట్రీమ్‌ల ద్వారా భారతీయులు

రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్‌కు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య నాయకులు

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక) నంద్యాల : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం కన్వీనర్ గంగిశెట్టి రాజేశ్వరరావు మరియు మహానంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంచపు రమణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా గంగిశెట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా న్యాయవాద వృత్తిలో ఉన్న మిత్రులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు . మంత్రి ఫరూక్ గారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, న్యాయశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని . ఈ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శివుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటున్నాను అన్నారు . ప్రభుత్వం తరపున న్యాయశాఖ ద్వారా సామాన్యులకు వేగంగా న్యాయం అందేలా, అలాగే మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం మరియు పార్టీ నాయకులు చూపిస్తున్న ఈ అభిమానం సంతోషదాయకం అని పేర్కొన్నారు

అంతరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించిన వేల్పుల ఆనంద్ కుమార్ ఐ.ఆర్.ఎస్.

వేల్పుల ఆనంద్ కుమార్ ఐఆర్ఎస్ అధికారి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి లను సన్మానించిన కమిటీ సభ్యులు.

నందికొట్కూరు ఫిబ్రవరి 15(నంది పత్రిక) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణంలో సమీపంలో ఆదివారం రైతు కమిటీ ఆధ్వర్యంలో అంతరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి వృషభ రాజులతో నిర్వాకులు పందెంలో పాల్గొనడానికి తరలివచ్చారు. ఈ పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా వేల్పుల ఆనంద్ కుమార్ ఐఆర్ఎస్ అధికారి, మరియు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతరాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీల రైతు కమిటీ సభ్యులు వారికి శాలువలతో పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. పోటీలను వేల్పుల ఆనంద్ కుమార్, దాసి సుధాకర్ రెడ్డీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో వృషభ రాజులు పోటాపోటీగా తన సత్తా చాటడంతో పోటీలను ఆసక్తిగా తిలకించేందుకు వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటి స్వామి దాస్ రవికుమార్ రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోవా బన్ను వివాదం..

బాధితుడికి మంత్రి నారా లోకేశ్ మద్దతు.

వెలుగోడు, ఫిబ్రవరి 15 (నంది పత్రిక): మేడారం జాతరలో కోవా బన్ను విక్రయిస్తున్న నంద్యాల జిల్లా వెలుగోడు మండలం వెలుగోడు గ్రామానికి చెందిన వలిపై యూట్యూబర్ అనుచితంగా ప్రవర్తించిన ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అనేకమంది మద్దతుగా నిలుస్తున్నారు. తాజాగా ఈ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బాధితుడికి అండగా నిలుస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.“ వలి.. మీరు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం బాధాకరం. తెలుగు సమాజంలో సామరస్యం, గౌరవం, సోదరభావం తప్ప మతపరమైన విద్వేషాలకు చోటు లేదు. త్వరలో కలసి కోవా బన్ను టేస్ట్ చేస్తాను ” అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.మంత్రి స్పందనతో వలికి మరింత మద్దతు లభించిందని స్థానికులు అభిప్రాయపడుతూ వెలుగోడు మండల ప్రజలు అండగా నిలబడి వారి మద్దతును తెలుపుతున్నారు.



నంద్యాల అభివృద్ధియే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సీసీ రోడ్డును పరిశీలించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక). నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నాడు నంద్యాల స్థానిక శ్రీనివాస్ సెంటర్ నుండి సంజీవనగర్ గేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సి.సి. రోడ్డు పనులను మంత్రి ఫరూక్ స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను తనిఖీ చేసి, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకూడదని, ప్రజలకు సుదీర్ఘకాలం ఉపయోగపడేలా పటిష్టంగా నిర్మించాలన్నారు . శ్రీనివాస్ సెంటర్ – సంజీవనగర్ గేట్ మార్గం ఎంతో కీలకమైనదని, ఈ సి.సి. రోడ్డు పూర్తి కావడంతో వాహనదారుల ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, 19 వార్డ్ టీడీపీ ఇంచార్జి షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), చంద్ర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కాంట్రాక్టర్ పబ్బతి వేణు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల

పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్

ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు

వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి 15 : నంది పత్రిక ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓ వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16 వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్పిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్ర+సా)“ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.లి

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

చిన్న ప్రాణి.. పెద్ద హాని

నులిపురుగులతో అనారోగ్యం ఆల్బెండజోల్ మాత్రలతో నివారణ ప్రభుత్వ పైవేటు పాఠశాలలో ఉచితంగా పంపిణీ

జూపాడుబంగ్లా :ఫిబ్రవరి: 15(నంది పత్రిక) చిన్న ప్రాణి.. చేసే హాని మాత్రం మామూలుగా ఉండదు. ముఖ్యముగా చిన్న పిల్లలకు ఆరోగ్యపరంగా దీని వల్ల కలిగే కీడును మాటల్లో చెప్పలేము అదే నులిపురుగు చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నులిపురుగుల నిర్మూలనకు ప్రభుత్వం ఏటా ఫిబ్రవరిలో జాతీయం నీరు పురుగుల నిర్మాణ ప్రచార కార్యక్రమం జరుగుతాయి. చిన్నారులకు అనేక ఆరోగ్య సమస్యలు పట్టిపీడిస్తుంటాయి. ముఖ్యముగా అపరిశుభ్రత కారణంగా చుట్టుముట్టే సమస్యలు తల్లిదండ్రులు గమనించే లోపే తీవ్రపు రూపం దాల్చుతాయి. వీటిలో నూలిపురుగుల సమస్య ఒకటి. ఈ పురుగుల పిల్లల పొట్టలో చేరి.. వారి శారీరిక మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి. రక్తహీనతతో పాటు పోషకాహార లోపాన్ని కలిగిస్తాయి. వీటి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఈనెల 17న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పారుమంచాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకటి నుంచి ఐదు సంవత్సరాల గల పిల్లలు :883.. ఐదు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలు:1973 ఉన్నారని డాక్టర్ మౌనిక తెలిపారు. ఏళ్ల తరబడి పొట్టలో అవాసం... చిన్నపిల్లల పేగులో సాధారణంగా మూడు రకాల పురుగులు తిష్ట వేస్తున్నాయి అవి: ఏలిక పాములు, కొంకి పురుగు, చట్ట పాములు (టీనియా సోడియం) 19 ఏళ్ల లోపు పిల్లలపై ఇవి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేర్చవలసిన పోషకాలను నులి పురుగులే పీల్చుకోవడంతో పిల్లల్లో ఎదుగుదల నిలిచిపోతుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వారిలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తాయి. అనారోగ్యం బారిన పడుతారు ఒక్కొసారి ప్రాడపోయే స్థితిలో కూడా నెలకొనవచ్చు. నులిపురుగుల వ్యాప్తి ఇలా... నులి పురుగులు ఉన్న వ్యక్తి మల విసర్జన ద్వారా గుడ్లు నేలలోకి.. తద్వారా తాగునీరు గాలి ద్వారా ఆహార పదార్థాల పైకి చేరుతాయి. పిల్లల కడుపులో నులిపురుగులు ఉంటే వారికి ఆకలి తగ్గిపోవడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు , పోషక హారలోపం రక్తహీనత తరచుగా ఇన్ఫెక్షన్లకు గురికావడం వంటివి కనిపిస్తాయి. దీనివల్ల చదువుపై ఏకాగ్రత తగ్గుతుంది. చదువులో ఇతరుల కంటే వెనుకబడి పోతారు. జాగ్రత్తలు తప్పనిసరి... వ్యక్తిగత పరిశుభ్రతతో శాశ్వతముగా అరికట్టవచ్చును. చిన్నారులు బయట ఆడుకుని ఇంటికి వచ్చినప్పుడు.... భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత సబ్బుతో శుభ్రముగా కడుక్కునే విధంగా చూడాలి. గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. కూరగాయలు పండ్లను ఉప్పు నీటిలో కడిగి వాడాలి. తాగునీటిని కాచి వడబోసుకోవడం ఉత్తమం.. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నివారణ ఇలా... నూలి పురుగుల నివారణకు పారుమంచాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఐదేళ్ల లోపు పిల్లలకు అంగన్వాడి కేంద్రాలు 6 నుంచి 19 సంవత్సరాలు ఉన్నవారికి పాఠశాలలో ఆల్బెండ జోల్ మాటలు ఉచితంగా అందజేస్తారు.

ఏర్పాట్లు పూర్తి... నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. ఆల్బెండజోల్ మాత్రలు వినియోగంపై ఆశలకు అవగాహన కల్పించాము. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మాత్రలు అందిస్తారు. భోజనం తరువాతే వీటిని వేసుకోవాలి. మాత్రలు వేసుకున్న పిల్లలకు ఏమైనా సమస్య వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. డాక్టర్ మౌనిక. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పారుమంచాల(గ్రామం) జూపాడు బంగ్లా (మండలం)

పొట్టకూటి కోసం కోవాబన్ను అమ్ముకునే చిరువ్యాపారులను భయపెట్టడం సరికాదు: నాగబాబు

చిరువ్యాపారుల కడుపు కొట్టొద్దు.. కోవాబన్ను వలీకి అండగా నిలవాలి..

వెలుగోడు, ఫిబ్రవరి 15 (నంది పత్రిక): పొట్టకూటి కోసం కోవాబన్ను అమ్ముకుంటున్న చిరువ్యాపారులను పనికట్టుకుని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమైన చర్య ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు తీవ్రంగా. నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామానికి చెందిన వలీ మేడారం జాతరలో కేవలం రూ.10కే కోవాబన్ను విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సమయంలో కొందరు వ్యక్తులు అతడిని అవమానిస్తున్నారు. బాధాకరమన్నారు. కొందరి అత్యుత్సాహం వల్ల ఒక పేద కుటుంబం పస్తులు పడుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించేందుకు ఫుడ్ సేఫ్టీ అథారిటీలు ఉన్నాయని, సందేహాలుంటే అధికారులను సంప్రదించాల్సిన అవసరం లేదు. వేధించడం సరికాదన్నారు. ఈ ఘటన తర్వాత అనేక మంది చిరువ్యాపారులు వ్యాపారానికి భయపడుతున్నారు. వలీ వంటి చిరువ్యాపారులకు ధైర్యం చెప్పేందుకు ఆయనను పిలిపించి మాట్లాడినట్లు చెప్పారు.న్యాయబద్ధంగా, నాణ్యమైన చిరుతిండి పదార్థాలు అమ్ముకునే చిరువ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.చిరువ్యాపారులు తక్కువ లాభంతో కుటుంబాన్ని నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని, “నచ్చితే చేయూతనిద్దాం.. ఆరోపణలతో వారి కడుపు కొట్టడం మంచి సంస్కృతి కాదు” అని నాగబాబు పేర్కొన్నారు.

వయసును గెలిచిన భక్తి:

20 లీటర్ల నీటి బిందెతో కొండెక్కిన వృద్ధుడు

నంది పత్రిక-డోన్ మహాశివరాత్రి పర్వదినం వేళ భక్తికి వయసు అడ్డంకి కాదని నిరూపించారు డోన్ పట్టణానికి చెందిన ఓ వృద్ధుడు డోన్ పట్టణం కొండపేటకు చెందిన దస్తగిరి (65) తన అచంచలమైన భక్తిని చాటుకుని స్థానికులను అబ్బురపరిచారు. శివరాత్రి సందర్భంగా పట్టణంలోని ఆంజనేయ స్వామి కొండపై ఉన్న ఆలయానికి దస్తగిరి కాలినడకన బయలుదేరారు. కేవలం దర్శనం కోసమే కాకుండా, స్వామివారి అభిషేకం కోసం 20 లీటర్ల నీటి బిందెను తన భుజాన మోసుకుంటూ కొండపైకి చేరుకున్నారు. ఈ వయసులో అంత బరువును మోస్తూ నిటారైన కొండ మార్గంలో ఆయన ప్రయాణించిన తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

లోక కల్యాణం కోసం ప్రార్థన కొండపైకి చేరుకున్న అనంతరం దస్తగిరి ఆ నీటితో గడస్తంభానికి, స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “డోన్ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించాను. భక్తితో చేసే పనిలో అలసట తెలియదు“ అని పేర్కొన్నారు.

స్థానికుల ప్రశంసలు 65 ఏళ్ల వయసులోనూ యువకులకు దీటుగా కొండపైకి నీటిని మోసుకెళ్లిన దస్తగిరి నిబద్ధతను చూసి భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనలోని దైవచింతన, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

యాగంటి ఉమామహేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి

ప్రభుత్వం తరపున స్వామివారికి తిరుమల తిరుపతి దేవస్థాన పట్టు వస్త్రాలు సమర్పణ

బనగానపల్లె ఫిబ్రవరి 15 నంది పత్రిక మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా యాగంటి ఉమా మహేశ్వర స్వామి వారిని రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారము కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శిం చుకు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరుమల తిరుపతి దేవస్థానం పట్టు వస్త్రాలను స్వామివారికి భక్తిశ్రద్ధలతో మంత్రి సమర్పించారు. అంతకుముందు యాగంటికి చేరుకున్న మంత్రికి ఆలయ ఈవో, పాలకమండలి చైర్మన్, సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మంచి నీరు, మజ్జిగ స్టాల్స్, మెడికల్ క్యాంపులను ప్రారంభించారు. అదేవిదంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. దేవుని దర్శనం అందరికీ కలగాలని అందుకు మీరంతా స్వామి వారి దర్శన విషయంపై జాగ్రత్తగా ఉండాలని ఆలయ అధికారులకు సూచించారు.

భక్తులతో ఓంకారం కిటకిట

బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 15: భక్త జన సందోహం మధ్య ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓంకారం భక్తులతో కిటికీటలాడిపోయింది. మహాశివరాత్రి సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రాన్ని చేరుకునేందుకు బండి ఆత్మకూరు మండలం తో పాటు నంద్యాల ఆత్మకూరు కర్నూలు జిల్లాలతో పాటు ఇతర జిల్లాల ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా పుణ్యక్షేత్రానికి తరలివచ్చారు. ఉత్సవ విగ్రహాలు పుణ్యక్షేత్రానికి చేరుకునే ముందు బండి ఆత్మకూరులో శనివారం రాత్రి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం ఉత్సవ విగ్రహాలు సింగవరం సోమవారం పల్లె గ్రామాల మీదుగా ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకున్నాయి. జాగారం కంటే ముందే భక్తులు పుణ్యక్షేత్రానికి చేరుకొని స్వామి దర్శనం కొరకు క్యూలు కట్టారు. రాత్రి జాగారానికి దోమలతో సహవాసం చేయాల్సి వస్తుందని చాలామంది భక్తులు ముందుగానే దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేస్తున్నారు. భక్తులు ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకునేందుకు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పుణ్యక్షేత్రానికి వస్తూ ఉండటంతో బస్సుల నిర్వహణ కూడా కష్టసాధ్యంగా మారింది.

తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో హోరెత్తుతున్న శైవ క్షేత్రాలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు ‘ఓం నమః శివాయ‘ నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి 15) తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి సహా అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు, శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు. అలాగే, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కీసర, వరంగల్‌లోని చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. ‘హర హర మహాదేవ‘, ‘శంభో శంకర‘ అంటూ భక్తులు చేస్తున్న జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్ఆర్టీసీ) పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించారు. శివపార్వతులు ఏకమైన ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

జూపాడుబంగ్లా :ఫిబ్రవరి: 15: (నంది పత్రిక) మండల పరిధిలోని తుడిచెర్ల గ్రామంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీ భ్రమరాంబ సమేత శంకర మల్లేశ్వరస్వామి వారి ఉత్సవ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. సందర్భంగా శ్రీ భ్రమరాంబా సమేత శంకర మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పత్తి కోతకు యంత్రం...

పత్తి రైతుల ఏళ్లనాటి కష్టాలకు చెక్ పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కూలీల కొరత, అధిక ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు ఉపశమనం కలిగించేలా దేశీయంగా అభివృద్ధి చేసిన 'కపాస్ హార్వెస్టింగ్ మెషిన్'ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం రైతులకు అంకితం చేశారు. భోపాల్‌లోని ఐకార్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (జఖూూజు) శాస్త్రవేత్తలు ఈ యంత్రాన్ని రూపొందించారు. ఇప్పటివరకు కూలీలతో చేతితో చేసే పత్తి తీత ప్రక్రియ ఈ యంత్రం ద్వారా పూర్తిగా ఆటోమేటిక్ అవుతుంది. దీనివల్ల కూలీల ఖర్చు, సమయం గణనీయంగా ఆదా అవుతుందని, పత్తి సాగు మరింత లాభదాయకంగా మారుతుందని మంత్రి తెలిపారు.

కొలనుభారతి క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం

కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని ఏకైక సరస్వతి క్షేత్రమైన కొలను భారతి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని కొలను భారతమ్మ శాలివాహన కుమ్మర్ల అన్నదాన సత్రం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమ ను ఆదివారం నిర్వహించారు. క్షేత్రమునకు వచ్చిన భక్తులకు ఉదయం నుంచి అల్పాహారం అన్నదానంలను ఉచితంగా అందించారు, జాగరణ సందర్భంగా క్షేత్రంలో ఉండే భక్తులకు రాత్రి సమయంలోను భక్తులకు అన్నదానం లను అందించారు. ఈ సంవత్సరం కూడా రెండు రోజులపాటు అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలకు క్షేత్రంలో రెండు రోజులపాటు ఉచితంగా అన్నదానం ను నిర్వహిస్తున్నట్లు శాలివాన సంఘం సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గత 15 ఏళ్ల నుంచి క్షేత్రంలో భక్తులకు ఉచితంగా అన్నదానంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు

గంగవరంలో ఘనంగా శివరాత్రి వేడుకలు.

హనుమాన్ ఆలయం వద్ద పలు రకాల పండ్లు పంపిణీ చేసిన టిజీపీ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి.

శిరివెళ్ల (నంది పత్రిక):-శిరివెళ్ల మండల పరిధిలోని గంగవరం గ్రామంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి గారు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఉచితంగా పలు రకాల పండ్లను పంపిణీ చేశారు. పండుగ రోజు ప్రతి కుటుంబంలో పిండి వంటలు తీపి పదార్థాలు ఉంటాయని స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఆరోగ్యకరమైన పండ్లను పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చిన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

పుణ్యక్షేత్రాలలో వైద్య శిబిరాలు

బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 15 : మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు వైద్యశాఖ సేవలను అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. గుండ్ల బ్రహ్మేశ్వరం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు దిగువ మెట్ట వద్ద నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం,శెట్టిపల్లి తో పాటు నారాయణపురం, చిన్నదేవలాపురం ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులకు అనారోగ్యాలకు గురి కాకుండా ఉండేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాలినడకన వచ్చే భక్తులు బొబ్బలకు గురి అవుతుంటారని ఎండల కారణంగా భక్తులు వాంతులు అయాసం వంటి రుగ్మతలకు గురవుతారు కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా శిబిరాలను ఏర్పాటు చేశారు. ఓంకార పుణ్యక్షేత్రంలో నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హేమంత సమీరతో పాటు ఎంఎల్ఓ లు,ఆరోగ్య కార్యకర్తలతో పాటు ఆశా కార్యకర్తలు కూడా ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఓంకార పుణ్యక్షేత్రంలో చిన్న పిల్లలకు సంబంధించి వైద్యాధికారి సుధాకర్ సేవలందించేందుకుగాను ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గ నియా ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది సేవలు అందించేందుకు పుణ్యక్షేత్రాలలో శిబిరాలను ఏర్పాటు చేశారు.

సిద్ధవరం శివాలయం పవిత్ర పుణ్యక్షేత్రం శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

పోరుమామిళ్ల ఫిబ్రవరి 15 (నంది పత్రిక): పోరుమామిళ్ల మండలం సిద్ధవరం గ్రామపంచాయతీలోని శివాలయాన్ని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి సతీమణి సురేఖతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ, పూర్వకాలంలో సిద్ధులు తపస్సు చేసిన పవిత్ర పుణ్యక్షేత్రమిది అని తెలిపారు. మునులు ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించారని, కొండపై కోనేరును ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎంత కరువు వచ్చినా ఈ కోనేరులో నీరు ఉండటం ఈ క్షేత్ర ప్రత్యేకతగా ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. చాలా సంవత్సరాలుగా ఈ ఆలయం అభివృద్ధి చెందుతూ వస్తోందని, శివాలయం, పార్వతి అమ్మవారి గుడి, ఆంజనేయస్వామి గుడి ఉన్నాయని తెలిపారు. మెయిన్ రోడ్డు నుంచి ఆలయం వరకు రెండు కిలోమీటర్ల మట్టి రోడ్డును గతంలో నిర్మించారని, ప్రస్తుతం తారు రోడ్డు నిర్మాణం జరిగితే దూర ప్రాంతాల నుంచి భక్తులు మరింతగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.

ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో, అలాగే మహాశివరాత్రి పండుగ రోజున వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుతాయని స్థానిక ప్రజల నమ్మకం అని తెలిపారు. పండుగ రోజుల్లో వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. స్థానిక నాయకులు, ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధి కొనసాగుతోందని, ప్రభుత్వ సహకారం కూడా లభిస్తే ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మంచి సౌకర్యాలు కల్పించవచ్చని నాగార్జున్ రెడ్డి తెలిపారు.

బడ్జెట్ మాయాజాలమే ప్రజలకు మళ్లీ మోసం

పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

పోరుమామిళ్ల ఫిబ్రవరి 15 (నంది పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌పై మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మాయల మరాఠీలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడో బడ్జెట్‌లోనూ మాయాజాలాన్ని ప్రదర్శించారని వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అన్నారు. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, 50 ఏళ్లకే పెన్షన్ వంటి హామీలకు నిధుల కోతలు విధించారని తెలిపారు. వ్యవసాయ రంగం, విద్యారంగం, గిట్టుబాటు ధరలు, ఉచిత బస్సు పథకాలకు సరైన కేటాయింపులు లేవని విమర్శించారు. ఉద్యోగ వర్గాలను మరోసారి మోసం చేశారని, 40 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం కాగితాలకే పరిమితమైందని, గత ప్రభుత్వ కాలంలో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. సంపద సృష్టి అంటూ మాటలకే పరిమితమై రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. దేశంలోనే అత్యధిక అప్పులు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని తెలిపారు. బడ్జెట్‌లో ఆచరణ సాధ్యం కాని కల్పిత నిధుల కేటాయింపులే ఎక్కువగా ఉన్నాయని, ఇది ప్రజలను మళ్లీ మోసం చేయడమే తప్ప మరొకటి కాదని పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి అన్నారు.

తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక): ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడడంతో గీత కార్మికుడికి గాయాలైన ఘటన ఆదివారం కోరుకొండపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన ముంజాల కుమారస్వామి(37) కల్లుగీత వృత్తితో కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆదివారం సాయంత్రం సుమారు 6:30 గంటల ప్రాంతంలో తాటి చెట్టు పై నుండి పడడంతో తీవ్ర గాయాలు కాగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కోరుకొండ పల్లి గ్రామ సొసైటీ అధ్యక్షుడు మేడి ఉప్పలయ్య, మంజాల శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు.

నంది వాహనాధీశా నమోస్తుతే!

మహానందీశ్వరునికి వైభవంగా మహా రుద్రాభిషేకం

మహాశివరాత్రికి పోటెత్తిన భక్తజన సందోహం

మహానంది ఫిబ్రవరి 15 (నంది పత్రిక):- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి ఆదివారం రాత్రి నంది వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు.ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని,రుత్విక్కుల బృందం ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేశారు.ఉదయం స్వామి అమ్మవారు మయూరి వాహనంపై కొలువై ఆలయ ప్రాంగణంలో విహరించారు.తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున తిరుమల దేవస్థానం అధికారులు శ్రీ మహానందీశ్వర స్వామి వారి కళ్యాణము కొరకు పట్టు వస్త్రాలు సమర్పించారు.రాత్రి మహానందీశ్వర దంపతులు నంది వాహనంపై అశేష భక్త జనం మధ్య విహరిస్తూ భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని కలిగించారు.అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో శ్రీ మహానందీశ్వర స్వామికి మహా రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు.కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవదాని, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ ఆధ్వర్యంలో పండితులు,రుత్విక్కులు గంధ,చందన, విశేష ద్రవ్యాలతో అభిమానం మహానందీశ్వరునికి మహా రుద్రాభిషేకం చేశారు.అనంతరం స్వామివార్లకు కల్యాణోత్సవం కనులు పండుగ సాగింది. బ్రహ్మోత్సవాలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఈఓ వై.మదు, దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భండి హోమంలో కాటసాని సోదరులు

శ్రీకృష్ణ స్వామి వారికీ ప్రత్యేక పూజలు

భక్తులకు అన్నదానము చేసిన కాటసాని సోదరులు

బనగానపల్లె ఫిబ్రవరి 15నందిపత్రిక యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి క్షేత్ర సమీపంలోని యాగంటి బసవన్న గోశాల నిర్వాహకులు బుర్ర వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన ఆదివారం ఏర్పాటుచేసిన చండీ హోమం కార్యక్రమానికి కాటసాని సోదరులు వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి,బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి దంపతులు, కాటసాని తిరుపాల్ రెడ్డి దంపతులు, వైసీపీ నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి, కాటసాని గణేష్ రెడ్డి హాజరై శ్రీ కృష్ణ పరమాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి నిర్వహించారు. కాటసాని రామిరెడ్డి దంపతులు గోశాలను సందర్శించి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హోమం కార్యక్రమంలో పాతపాడు వెంకటేశ్వర్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, మీరాపురం మల్లేష్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, పసుపల జనార్దన్ రెడ్డి, పసుపల ప్రసాద్ స్వామి, అన్నవరం సాయిరెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి, ఇల్లూరు కొత్తపేట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి శ్రీ సీతారాముల దర్శనం కరువు.

మహానందిలో నేను చెప్పిందే వేదం అంటున్న అధికారి.

భక్తుల మనోభావాలు దెబ్బతీసిన అధికారి.

శ్రీశైలం లో సంఘటన జరిగిన మార్పు రాని అధికారి.

చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాల్లో అధికారుల నిర్లక్షం.

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక) మహాశివరాత్రి పండుగ కు అధికారుల ధోరణితో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓ అధికారి నేను చెప్పిందే వేదంగా నడుచుకోవాలని సాక్షాత్తు శ్రీరాముడు దర్శనంనలేకుండా చేయడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రాల నుంచి శివ భక్తులు అధికంగా శ్రీశైలం,మహానంది కి అధిక సంఖ్యలో కాలినడకన వస్తారు.ప్రధానంగా కర్ణాటకకు చెందిన శివ భక్తులు ఆ శివయ్య దర్శనం కోసం వ్యయప్రయాసలు తట్టుకొని దర్శనం కోసం వస్తుంటారు.శ్రీశైలంలో శివ భక్తులను క్యూ లైన్లలో గంటల తరబడి పెట్టడం మంచి నీళ్ళు,ఆహారం లేకపోవడం,దర్శనం లభించకపోవడంతో శివ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్యూ లైన్లు పడగొట్టి ముందుకు దూసుకుపోవడంతో కట్టడి చేయడానికి పోలీసులు లాటి ఛార్జ్ చేశారని ఆరోపణలు వినిపించాయి.ఈ నేపథ్యంలోనే శ్రీశైలంలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,జాయింట్ కలెక్టర్ అక్కడే ఉంటూ శ్రీశైలం కు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు.రాష్ట్రంలో ఈ సంఘటన హాల్ చల్ చేసిన విషయం తెలిసిందే.ఇంత జరిగిన మహానందిలో ఆ అధికారి తీరు మరకపోవడం విశేషం.మహానంది కి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతాయి.లక్షల్లో వచ్చే శివ భక్తులకు ఓ సమస్య ఎదురైంది.శివ కేశవులకు నిలయం మహానంది ఆలయం.మహానంది వచ్చిన భక్తులకు శ్రీ సీతారాముల దర్శనం కరువైంది.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర దర్శనం అనంతరం రామాలయంలో శ్రీ సీతారాములను దర్శనం చేసుకోవడం ఆనవాయితీ.గతంలో ఎన్నడు లేని విధంగా రద్దీ అధికంగా ఉన్నారని శ్రీ సీతారాముల వారి దర్శనం భక్తులకు దూరం చేయడంతో భక్తులు ఆగ్రహం బ్యాక్ చేస్తున్నారు.దర్శనం లేకపోవడంతో భక్తులు దేవస్థానం ఉన్నత అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడంతో సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం గా సమాధానం ఇవ్వడంతో భక్తులు నోళ్ళు వెళ్ళబెట్టుకున్నారు.రెండు రోజుల క్రితం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వర రావు మహానందిలో ప్రవచనాలు చెప్పడానికి వచ్చారు.ఆయన ప్రవచనాలు ఎక్కడ పెట్టినా వేల సంఖ్యలో వస్తుంటారు.మహానందిలో ఆయన ప్రవచనాల్లో అధికారుల నిర్లక్షం కొట్టొచ్చినట్టుగా కనపడింది.ప్రవచనాలు వినే వారు కరువయ్యారు.దోమల బాధ తో కొందరు వెనుతిరిగిపోతే కొందరు కాసేపు ఓపికతో విన్నా దోమలు అధికం కావడంతో ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల దర్శనం కల్పించకపోయినా అధికారులపై చర్యలు తీసుకుంటే మరో సారి ఇలాంటి సంఘటనలు జరగవని భక్తులు పేర్కొంటున్నారు.

కొత్తూరు సుబ్బరాయునిలో వసతి గృహ నిర్మాణమునకు 2.11 లక్షలు విరాళం

-ఆలయ ఈవో యం. రామక్రిష్ణ

పాణ్యం.ఎన్.కొత్తూరు. నంది పత్రిక న్యూస్.ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎన్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు రూ“ 2 లక్షల 11వేల 116/- లు ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. బనగానపల్లె పట్టణం మంగళవరం వీధికి చెందిన అయిత చిన్న నాగరాజు లక్ష్మీ సరస్వతి ల కుమారుడు సురేంద్రబాబు లావణ్య కుటుంబ సభ్యులు 1లక్ష 11వేల 116/- లు, అదేవిధంగా నంద్యాల పట్టణం సంజీవ నగర్ కు చెందిన మద్దాల యుగంధర్ ఉమా దంపతుల కుమారుడు కుమార్తె గోవింద తులసీలు 1లక్ష విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో మైనార్టీలకు పెద్దపీట

మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ముస్లిం మైనార్టీ నాయకుల ఘన సన్మానం

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రూ. 6090 కోట్లు భారీగా నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నంద్యాలలో ముస్లిం మైనార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం నంద్యాల టౌన్ 19 వ వార్డు టీడీపీ ఇంచార్జి షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు భారీ ఎత్తున నంద్యాలలో ఉన్న మంత్రి కార్యాలయానికి చేరుకొని మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీల అభివృద్ధి కోసం రూ. 6090 కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, మంత్రి ఫరూక్ గారికి మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. సన్మానం స్వీకరించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ నిధులతో మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ముస్లిం మైనార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు....

మహానంది ఫిబ్రవరి 15 (నంది పత్రిక):- ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎన్నో సంవత్సరాలు నుంచి ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌల,మహానంది మండల టెన్ట్ క్లాస్ అధ్యక్షులు కందుల అమర్నాథ్ మరియు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో సూట్ రూము నిర్మాణంకు రూ.15 లక్షలు విరాళం..

మహానంది, ఫిబ్రవరి 15 (నంది పత్రిక):- మహానంది పుణ్య క్షేత్రంలో నూతనంగా సూట్ రూము నిర్మాణంకు దాతలు 15 లక్షలు విరాళం అందజేశారు. ఈఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా దైవ దర్శనం విచ్చేసిన హైదరాబాద్ వాస్తవ్యులు యలమంచి సాంబశివరావు, సుజాత, నవీన్, నాగిని దంపతులు సూట్ రూము నిర్మాణంకు 15 లక్షలు ఇవ్వడాని ముందుకు వచ్చారు.ముందుగా రూ. 1 లక్ష అడ్వాన్సుగా ఈఓకు అందజేశారు.అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత

మహానంది ఫిబ్రవరి 15)నంది పత్రిక):- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని ఏఎస్పీ మందా జావలి పోలీస్ అధికారులకు. మహానంది క్షేత్రంలో పార్కింగ్ ప్రదేశాలు,ఆలయ పరిసరాలను ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఏఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరా, డ్రోన్ కెమెరాతో బ్రహ్మోత్సవాలలో పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు.భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

మహాశివరాత్రి సందర్భంగా లంకమల్లేశ్వర స్వామి ఆలయం వద్ద వైద్య శిబిరం యాత్రికులకు ఉచిత వైద్య సేవలు

అట్లూరు ఫిబ్రవరి 15 (నంది పత్రిక):మహాశివరాత్రి పండుగ సందర్భంగా బద్వేల్, అట్లూరు మండలాల సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ల నిర్వహణలో లంకమల్లేశ్వర స్వామి దేవాలయం సమీపంలో మరియు రెడ్డి బాయి (బేస్ క్యాంప్) వద్ద15/2/26 న వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బద్వేల్ డివ్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది యాత్రికులతో మర్యాదగా వ్యవహరించి సమయానికి చికిత్స అందించాలని ఆదేశించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆరోగ్య విద్య కార్యక్రమం నిర్వహించి, యాత్రికులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. వేడి ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన నీటిని మాత్రమే తాగడం, చిరు దుకాణాల్లో ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్‌తో కప్పి శుభ్రంగా ఉంచడం, దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో ఉన్న 14 ఏళ్ల బాలుడిని 108 అంబులెన్స్ ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ హమీదా బేగం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి. మురళీకృష్ణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ రజియా సుల్తాన్, సుబ్రహ్మణ్యం, విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే కేంద్రంలో సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

గిరిజనుల ఐక్యతే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం లక్ష్యం.

మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూ నాయక్

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక):సంతు సేవాలాల్ మహారాజ్ ఆశీర్వచనాలతో గిరిజనులు ఐక్యమత్యంగా ఉంటూ తమ బలాన్ని చాటాలని శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూ నాయక్ పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలోని పూలే సెంటర్‌లో ఆదివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బోగ్ బండారో నిర్వహించి సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుగులోత్ దస్రూ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. గిరిజనుల ఐక్యతే సమాజ బలం అని స్పష్టం చేశారు. విద్య, అభివృద్ధి ద్వారానే గిరిజనులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. యువత సేవలాల్ మహారాజ్ ఆశయాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని సూచించారు. సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సంవత్సరం జయంతిని మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ బాల, భూక్య వెంకన్న, భూక్య

శ్రీనివాస్, బానోత్ భద్రు, లక్ష్మణ్, బానోత్ బాలు, బానోత్ కిషన్, బాదావత్ అమ్మ, ధరావత్ మహేందర్, వాంకుడోత్ వెంకన్న, మాలోత్ అశోక్, బాదావత్ రవి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో ప్రజా ఆస్తి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.

80 ఫీట్లకు బదులుగా 60 ఫీట్ల వెడల్పుతో రోడ్డు వేయాలి.

తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీలో కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు హర్షణీయమని, అయితే ప్రజల ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి గాంధీ సెంటర్ మీదుగా బైపాస్ రోడ్డు వరకు, అలాగే పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా అమీనాపురం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పును 80 ఫీట్లకు బదులుగా 60 ఫీట్లకే పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మధ్యలో ఏర్పాటు చేసే డివైడర్ వెడల్పును కూడా తగ్గించి మూడు ఫీట్ల పరిమితిలోనే నిర్మించాలని సూచించారు. ఈ నిర్ణయం వల్ల అనేక దుకాణాలు, ఇళ్లు కూల్చివేతలకు గురికాకుండా రోడ్డు విస్తరణ పనులను అమలు చేసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఉప్పరపల్లి రోడ్డు, మార్కెట్ రోడ్డు ప్రాంతాల్లో ప్రజల ఆస్తి నష్టం తక్కువగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే నూతన పాలకవర్గం ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని చిట్యాల వీరన్న విజ్ఞప్తి చేశారు.

శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు.

భక్తులతో కిటకిటలాడిన కాట్రపల్లి శివాలయం.

భక్తజన సందడితో ధన్నసరి మల్లన్న జాతర.

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి మల్లన్న గుట్టతో పాటు మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాకతీయుల కాలం నాటు శివాలయం, వెంకటగిరి గ్రామంలో శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనామ స్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో, పిల్లాపాపలతో శివాలయాలకు తరలివచ్చి అభిషేకాలు, అర్చనలు చేస్తూ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో శివాలయాల్లో భక్తులు కిటికీటలాడుతూ దర్శనాల కోసం బారులు తీరారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధి దన్నసరి గుట్టపై స్వయంభు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందితో ఏర్పాట్లను చేశారు. ఈ మేరకు భక్తజనులు ఆహ్లాదకరమైన వాతావరణంతో గుట్టపై భక్తులతో దేవాలయం కిటకిట లాడింది. కాట్రపల్లి గ్రామంలోని కాకతీయలనాటి శివాలయంలో దేవాలయ అర్చకులు వరంగంటి వెంకటాచార్యులు, ధన్నసరి గుట్టపై ఆరేండల ప్రభాకరాచారి, యశ్వంత్ ఆచార్య, వెంకటగిరి గ్రామంలో కందాల ఆదర్శచార్యులు, పత్తిపాక శ్యామ్ కుమార్ వేద మంత్రోచ్ఛరణల నడుమ మహా శివుడికి రుద్రాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, తెల్లవారుజామున శివపార్వతులకు వైభవోపేతంగా కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు.

మిత్రుడి వైద్య ఖర్చులకు 10వేల ఆర్థిక సహాయం.

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక):అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రుడికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి ఆదర్శంగా నిలిచారు కల్వల గ్రామానికి చెందిన యువకులు. కల్వల గ్రామానికి చెందిన కందిపాటి జానయ్య కుమారుడు రాము కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేరి చికిత్స తీసుకుంటున్నాడు. మిత్రుడి అనారోగ్య విషయం తెలిసిన రాముతో పదవ తరగతి మిత్రులు డోనికెని యుగేందర్, కే.వెంకటేష్, ఎం.కౌండిన్య, ఎన్.యాకన్న, హరీష్, కోడి నరేష్, కిషన్, బొడ్డు వెంకటేష్, గొడ్డేటి వెంకటేష్, లింగాల ముఖేష్ పరామర్శించి అత్యవసర చికిత్స కోసం రూ.10వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదరికానికి చెందిన రాము వైద్య ఖర్చులకు ప్రతి ఒక్కరూ సహరించాలని పిలుపునిచ్చారు.

ముళుగు నూతన చైర్మన్ పీఠానికి ఇద్దరికీ అవకాశం?

నూతన మున్సిపాలిటీకి చైర్మన్ కావడం చరిత్రలో
లిఖించడానికి వీలుంటుంది.
అందుకే ఆశామహులకు మధ్య పోటీ నెలకొంది.
కాంగ్రెస్ క్యాంపులో ఉత్కంఠ రేపుతున్న పరిణామాలు
స్వాతి, చంద్రకళల మధ్య పదవి పంపిణీపై ప్రచారం జోరు...
బీసీ మహిళ రిజర్వేషన్‌తో కాంగ్రెస్‌లో అంతర్గత పోటీ
రేసులో నలుగురు మహిళా కౌన్సిలర్లు
మంత్రి సీతక్క వద్ద లాబీయింగ్ క్యాంపు రాజకీయాల తర్వాత
సమన్వయానికి ముమ్మర ప్రయత్నాలు
రేపటి లాబీయింగ్ తో తొలి చైర్మన్ ఎవరో తేలనున్న ఉత్కంఠ

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15(నంది పత్రిక) ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈ నెల 16న జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీసీ మహిళకు రిజర్వ్ అయిన ఈ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు నలుగురు మహిళా కౌన్సిలర్లు బరిలోకి దిగడంతో పార్టీ అంతర్గతంగా పోటీ ఆసక్తికరంగా మారింది. అయితే తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరికి చైర్మన్ పదవిని రెండున్నర సంవత్సరాల చొప్పున పంచే ఫార్ములా అమల్లోకి రావచ్చన్న ప్రచారం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది. మొత్తం 20 వార్డులు ఉన్న ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ ఐదు స్థానాలు, స్వతంత్రులు రెండు స్థానాలు, బీజేపీ ఒక స్థానంతో సరిపెట్టుకున్నాయి. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైంది. అయితే అదే పార్టీలో నలుగురు మహిళా కౌన్సిలర్లు పీఠం కోసం పోటీ పడటం నాయకత్వానికి సవాల్‌గా మారింది.

నలుగురు మహిళా కౌన్సిలర్లు మధ్య పోటీ... చైర్మన్ రేసులో నాలుగో వార్డు నుంచి గెలిచిన గుంటోజు పావని నిరంజన్ చారి, మూడో వార్డు నుంచి విజయం సాధించిన యాసం వసంత రవికుమార్, ఆరో వార్డు నుంచి గెలిచిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, ఎనిమిదో వార్డు నుంచి ఎన్నికైన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ ప్రధానంగా ఉన్నారు. ఈ నలుగురూ తమ తమ రాజకీయ నేపథ్యం, వర్గాల మద్దతుతో మంత్రి సీతక్క వద్ద తీవ్రంగా లాబీయింగ్ చేసినట్లు సమాచారం. నల్లెల్ల స్వాతి కుటుంబానికి ప్రాంతీయంగా మంచి రాజకీయ చరిత్ర ఉండగా, గుంటోజు పావని స్వాతంత్ర్య సమరయోధుడు గుంటోజు నరసయ్య కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం ఆమెకు బలంగా మారింది. యాసం వసంత కుటుంబానికి మంత్రి సీతక్కతో సన్నిహిత సంబంధాలు ఉండగా, చంద్రకళ భర్త బిక్షపతి కూడా పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.

క్యాంపు రాజకీయాలుడ కీలక ఫార్ములా చైర్మన్ ఎంపికపై విభేదాలు తలెత్తకుండా ఉండేందుకు మంత్రి సీతక్క గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను హైదరాబాద్‌కు తరలించి క్యాంపు నిర్వహించినట్లు తెలిసింది. రెండు రోజుల పాటు జరిగిన చర్చల అనంతరం పార్టీలో సమతుల్యతను కాపాడే విధంగా ఒక కీలక ఫార్ములా రూపుదిద్దుకున్నట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి మధ్య చైర్మన్ పదవిని రెండున్నర సంవత్సరాల చొప్పున పంచే ప్రతిపాదనకు సభ్యుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఇద్దరికీ అవకాశం కల్పించడం ద్వారా పార్టీలో అసంతృప్తిని నివారించాలన్న వ్యూహం అమల్లోకి రావచ్చన్న చర్చ సాగుతోంది.

రేపటిలో గా క్లారిటీ రావచ్చు?.. ఈ ఫార్ములా అమల్లోకి వస్తే తొలి రెండున్నర సంవత్సరాలు చైర్మన్‌గా ఎవరు బాధ్యతలు చేపడతారన్నది రేపటి ఎన్నికతో స్పష్టత రానుంది. ఒకే పదవిని ఇద్దరికి పంచే విధానం స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపించే పరిణామంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అంతర్గత ఐక్యతను కాపాడేందుకు కాంగ్రెస్ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. అయితే ఈ ఫార్ములా భవిష్యత్తులో పార్టీ రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. మొత్తంగా ములుగు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరి ఖాతాలో పడుతుందన్నది రేపటి ఎన్నికతో తేలనుండగా, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

ఉత్కంఠకు తెరపడనున్న కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నేడు.

మున్సిపల్ కేంద్రంలో 144 సెక్షన్ విధింపు.

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక): అందరి చూపు కేసముద్రం వైపే, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ స్వంత మున్సిపాలిటీ కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ ఎవరనే ఉత్కంఠకు కొన్ని గంటలలో తెరపడనుంది. ఫిబ్రవరి 11 నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో కేసముద్రంలోని 16 వార్డులలో పోటీ చేసిన అభ్యర్థులలో అధికార కాంగ్రెస్ 8 స్థానాలు, ప్రతిపక్ష బిఆర్ఎస్ 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇరు పార్టీలకు సమాన స్థానాలు రావడంతో హాంగ్ ఏర్పడింది. దీంతో తమ అభ్యర్థులను చేయి జారకుండా ఉండేందుకు గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో చైర్ పర్సన్ ఎన్నికకు కావాల్సిన స్పష్టమైన మెజారిటీ ఎవరికి లేకపోవడంతో ఎక్స్ అఫీషియో ఓట్లు కీలక కానున్నాయి. ప్రస్తుతానికి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఎక్స్ అఫీషియో ఓటు వేయడానికి నమోదు చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ బలం 9 కి చేరుకుంది. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మున్సిపల్ పరిధిలో 144 సెక్షన్/163బిఎన్ఎస్ఎస్ విధించినట్లు కేసముద్రం సీఐ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వైపు ఏ వాహనానికి అనుమతి లేదని, ప్రయాణికులు బైపాస్ ద్వారా వెళ్లాలని సూచించారు. ఏ నలుగురు వ్యక్తులు ఒక దగ్గర గుమిగూడవద్దని పోలీసులు తెలిపారు. హాంగ్ లో గెలిచేది ఎవరు, చైర్ పర్సన్ పీఠాన్ని దక్కించుకునేది ఎవరు?... నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో ఏ పార్టీ జెండా ఎగరనుంది వేచి చూద్దాం..

ఈనెల 16వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 15: నంది పత్రిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+నా) సేవలను సోమవారం 16.2.2026 వ తేదీన మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఫిబ్రవరి, 16 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. .

ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.

దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:

ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,

ళ 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.

ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు –

పరిషత్ ఎన్నికలకు పరీక్షల గండం..!

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నామని ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే..

కానీ మార్చి నెలాఖరు లోపు 15 వ ఆర్థిక సంఘం రావాల్సిన రూ. 498 కోట్ల రూపాయలు ఆగిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు రాము పకాడి అన్నారు. దీంతో ఎన్నికల పరిషత్ షెడ్యూల్ రూపొందించడం తలనొప్పిగా మారిందని, పరీక్షలు ప్రారంభం అవ్వక ముందే అంటే పిబ్రవరి 25వ తేదీకి ముందే పరిషత్ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం వుంది అంటున్నారు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు రాము పకాడి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న శ్రీశైలం దేవస్థానం అధికారులు:

-అరకార ఏర్పాట్లతో భక్తుల ఇబ్బందులు

-అమ్మవారి ప్రత్యేక అలంకారం మరిచిన శ్రీశైలం దేవస్థానం అధికారులు

-త్రాగునీరు లేదు: సెమియానాలు కరువైన వైనం

-చుట్టపు చూపుగా కూడా అమ్మవారి క్షేత్రం వైపు చూడని వైనం

-మహా శివరాత్రికి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కొత్తపల్లి – నంది పత్రిక : రాష్ట్రంలోనే ఏకైక సరస్వతీ క్షేత్రంగా వీరాజిల్లుతున్న కొలనుభారతి క్షేత్రంలో ప్రతి ఏటా మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయితే ఈ ఏడాది ఈ ఆలయాన్ని శ్రీశైలం దేవస్తానం వారు దత్తత తీసుకున్నాడు. ఇప్పుడు ఇంకా వైదవోపేతంగా మహాశివరాత్రి వేడుకలు శ్రీశైలం దేవస్థానం అధికారులు నిర్వహిస్తారని భక్తులు ఎంతో ఆశ పడ్డారు. అయితే ఆదివారం మహాశివరాత్రి వేడుకలకు అమ్మవారిని దర్శించు కొనేందున వచ్చిన భక్తాదులకు ఏర్పాట్లు కల్పించపోవడంతో భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని శ్రీశైలం దేవస్థానం అధికారులపై భక్తులు మండిపడ్డారు. అరకొర ఏర్పాట్లతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దింతో భక్తుల రద్దీ కూడా రద్దీ కూడా చాల వరకు తగ్గింది వసంత పంచమిన వెడుకలు అయిన నాటి నుంచి నేటివరకు శ్రీశైలం దేవస్థానం అధికారులు అమ్మవారి క్షేత్రంపైపు చుట్టపు చూపుగా పైన చూసిపోయిన దాఖాలలు లేవు ఎంత మేరకు ఆదాయం ఎక్కువగా ఉన్న శ్రీశైలం దేవస్థానంపైనే ప్రేమ చూపుతున్నారు తప్పా అమ్మవారిని కన్నెత్తైన చూడకపోండం భాదాకరమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మహాశివరాత్రి కీ అమ్మవారిని దర్శించుకొనేందుకు వచ్చిన భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించకపోవడం, సప్త శివాలయం వద్ద సిమియా నాలు వేయకపోవడం, విద్యుత్ సౌకర్యం, విద్యుత్ దీపాలం కరణ లేదు రోడ్డు వెంట దుమ్ముతో వాహనదారుల ఇబ్బందులు పడ్డారు. ముళ్లపాదలు కూడా తొలిగించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమ్మవారి ప్రత్యేక అలంకారం ఎక్కడ ప్రతి మహాశివ రాత్రికి ఒక్క రోజు ముంది అమ్మవారిని స్థానిక పురో హితులు నూతన వస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేసేవారు. అయితే శ్రీశైలం దేవస్థానం వారు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయపోవడం పై భక్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు శ్రీశైలం దేవస్థానం వారికి సరస్వతీ దేవి అంటే ఎందుకు అంత చిన్న చూపని ఇందుకేనా అమ్మవారి ఆలయాన్ని దత్తత తీసుకున్నది అని ప్రశ్నిస్తున్నారు. మహాశివవరాత్రిని పురస్కరించుకొని మండలంలో కొలను భారతిదేవి అలయంలో సంగమేశ్వరంలోని ఉమామహేశ్వరా లయంలో కొత్తపల్లి తాండవమరేశ్వర స్వామి ఆలయంలో గువ్వలకుంట్ల శివాలయంలో అన్ని గ్రామాలలోని శివాలయాల్లో ప్రజలు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు జాగరానకు కార్యక్రమాలకు భక్తులు శివాలయాలకు చేరుకున్నారు . అలయాల్లో దేవతామూర్తులకు కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు

ఫిబ్రవరి 16న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15 నంది పత్రిక ఫిబ్రవరి 16 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పిజిఆర్ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవఎశీయిఎ. ఖజూ.స్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ఒక్కరిని బాగా చదివించండీ

- ఐఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్

కొత్తపల్లి – నంది పత్రిక : తల్లిదండ్రులు ప్రతి ఒక్కరిని బాగా చదివించాలని ఐఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని గువ్వలకుంట్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ కులంలోని తల్లిదండ్రులు వారి బిడ్డలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. విద్యతోనో సమాజంలో మార్పు వస్తుందన్నారు. ఎవ్వరైనా పిల్లలను చదివించలేని పేద విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తామన్నారు. ఉన్నత చదువులు చదవడం ద్వారా సమాజంలో గుర్తింపు. మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అంబేడ్కర్ చూపించిన మార్గంలో నడవాలన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరం పునికి పుచ్చుకోవాలన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు ఇంట్లో ఉంచుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆయన వెంట రవి, జయపాల్, మల్లయ్య, జయన్న, జక్కరయ్య, ఏసుదాసు. చంద్రమౌలి, తదితరులు ఉన్నారు.

ఈ నెల17 న అహోబిలంలో దర్శనం నిలిపివేత

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి15, నంది పత్రిక అహోబిలం బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ గర్భగుడిని సుగంధ పరిమళాలతో శుద్ధి చేసేందుకొరకు ఈ నెల 17వ తేదీన మంగళవారం ఎగువ, దిగువ ఆలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 వరకు స్వామివారి దర్శనం నిలిపివేస్తున్నామని అహోబిలం మఠం సి ఎ ఒ రామానుజన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అహోబిలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తులు గమనించాలన్నారు. తిరిగి సాయంత్రం 3 గంటల తరువాత స్వామివారి దర్శన కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని ఆయన తెలిపారు.

రామప్ప కు వచ్చే భక్తులకుఉచిత త్రాగునీటి కేంద్రం ప్రారంభం

గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు ఆభినందనీయం.

అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (నంది పత్రిక): మహాశివరాత్రినిపురస్కరించుకుని రామప్ప దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం కీ:శే: గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ దాతగా ఉచిత శుద్ధి చేయబడిన త్రాగునీటి కేంద్రాన్ని ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా రామప్పలో ఉచిత త్రాగునీరు అందించడం గొప్ప విషయమని మహేందర్ జీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు, రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈ.ఓ శ్రీనివాస్,

రామప్ప ఆలయ కమిటీ సభ్యులు,గొల్లపల్లి రాజేందర్ గౌడ్,పిట్టల మధు,కోటి ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు డి.బలరాం రెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డి, పి. నాగరాజు, సి హెచ్. రమేష్, ఏ. రాజు,ఎం రమేష్, ఎస్ రవీందర్,సోమనర్సయ్య,ఎన్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల17 న అహోబిలంలో దర్శనం నిలిపివేత

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి15, నంది పత్రిక అహోబిలం బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ గర్భగుడిని సుగంధ పరిమళాలతో శుద్ధి చేసేందుకొరకు ఈ నెల 17వ తేదీన మంగళవారం ఎగువ, దిగువ ఆలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 వరకు స్వామివారి దర్శనం నిలిపివేస్తున్నామని అహోబిలం మఠం సి ఎ ఒ రామానుజన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అహోబిలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తులు గమనించాలన్నారు. తిరిగి సాయంత్రం 3 గంటల తరువాత స్వామివారి దర్శన కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని ఆయన తెలిపారు.

యాగంటిలో కిక్కిరిసిన భక్తులు

శివరాత్రి సందర్భంగా యాగంటి లో భక్తుల రద్దీ

స్వామి వారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

బనగానపల్లె ఫిబ్రవరి 15 నందిపత్రిక ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వరుల దేవస్థానం శివరాత్రి పర్వ దినం సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. స్థానికులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామి వారి దర్శనం కోసం క్యూ లైన్ లో నిలుచొని స్వామి వారిని దర్శించుకున్నారు.

స్వామి వార్లకు ప్రత్యేక పూజలు శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రాతఃకాలమునుండే స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలు సహస్ర నామ దీపావళి, రుద్రాభిషేకం జరిపించారు.రాత్రి 12 గంటలకు లింగోద్భవ ప్రత్యేక పూజలు, తెల్లవారుజామున 4.30 నిముషాలకు అనగా సోమవారం స్వామి వారికీ కళ్యాణం జరిపించునున్నట్లు ప్రధాన అర్చకులు మహేశ్వర శర్మ తెలిపారు.

స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి కుటుంబ సమేతంగా, బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి ప్రతిమ కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

భక్తులకు దర్శన ఏర్పాట్లు ఘనం స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాండ ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దింతో గతం కంటే ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

యూబై ఏళ్ల కలకు మంత్రి పరిష్కారం....

- ఎలిశెట్టిపెల్లికి బ్రిడ్జి గ్రీన్ సిగ్నల్

- మంత్రి సీతక్క ఆదేశాలతో కదిలిన అధికారులు..

- అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదన పంపిన అధికారులు

- వర్షాకాల కష్టాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు..

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 (నంది పత్రిక)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపెల్లి గ్రామస్తుల యూబై ఏళ్ల నిరీక్షణకు ముగింపు దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామం వద్ద ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్థల పరిశీలన నిర్వహించి అంచనాలు సిద్ధం చేశారు. ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించడంతో బ్రిడ్జి మంజూరుకు మార్గం సుగమమైంది. ప్రతి వర్షాకాలంలో వాగు ఉప్పొంగడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. అత్యవసర పరిస్థితుల్లోనూ ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనేది.

గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులను ఆదేశించారు. త్వరలోనే బ్రిడ్జి మంజూరుతో ప్రజల కష్టాలు తీరనున్నాయని అధికారులు తెలిపారు. బ్రిడ్జి ప్రతిపాదనతో గ్రామానికి మోక్షం లభించినట్లైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సీతక్క కృషిని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఎలిశెట్టిపెల్లి సహా పరిసర గ్రామాల అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుంది. అని ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. కసిరెడ్డి

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్య దైవం సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని గిరిజన భవన్ లో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, బంజారాల సంస్కృతిని ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ హితబోధ చేశారన్నారు. చిన్న భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహానీయుడు సేవాలాల్ అని కొనియాడారు. మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, గిరిజన సంఘం అధ్యక్షులు అజిత్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, సురేందర్ రెడ్డి, డాక్టర్ శివరాం పలువురు గిరిజన సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, వైస్ ప్రిన్సిపాల్ కోడెం భాస్కర్, ఉపాధ్యాయులు రీనా పాంచల్,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా అంతట మార్మోగిన శివనామ స్మరణం..

జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాలను దర్శించుకున్న సుమారు 3.50 లక్షలకు పైగా భక్తులు..

శివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలలో జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై ప్రజల సంతృప్తి...

శివరాత్రి మహోత్సవాలలో ప్రశాంతంగా పాల్గొని దైవ దర్శనం చేసుకున్న ప్రజలు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15, మంది పత్రిక ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లుతో జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాలలో శివరాత్రి మహోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పంచారామాలుగా ప్రసిద్ధి చెందిన ఐదు క్షేత్రాలలో సోమేశ్వర స్వామి దేవాలయం, క్షీర రామలింగేశ్వర స్వామి రెండు పంచారామ క్షేత్రాలు మన జిల్లాలోనే ఉండడం ఎంతో విశేషం అన్నారు. శివరాత్రి సందర్భంగా వేకువ జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున నది, సముద్ర స్నానాలను ఆచరించి, పిండ ప్రదానాలు నిర్వహించి, శివాలయాలను దర్శించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోనీ భీమవరం సోమేశ్వర స్వామి, పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి, ఆచంట రామేశ్వర స్వామి, లక్ష్మణ్యేశ్వరం లక్ష్మణ్యేశ్వర స్వామి, నత్తారామేశ్వరం రామలింగేశ్వర స్వామి, శివదేవుని చిక్కాల శివ దేవుని స్వామి, వీరంపాలెం విశ్వేశ్వర స్వామి, జుత్తిగ ఉమా వాసఖి రవి సోమేశ్వర స్వామి, యనమదుర్రు శక్తిశ్వరస్వామి, తదితర శైవక్షేత్రాలను సుమారు 3 లక్షల 50 వేల మంది పైగా భక్తులు దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. క్యూలైన్లలో పిల్లలకు పాలు, పెద్దలకు అల్పాహారం, త్రాగునీరు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య, ఫైర్, విద్యుత్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి, తదితర శాఖలు విధుల నిర్వహణలో నిమగ్నమై శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేశాయన్నారు. భక్తులు

ప్రశాంతంగా భక్తి భావంతో సంతృప్తికరమైన శివ దర్శనాలను చేసుకోవడానికి ఏర్పాట్లు చేసి, సక్రమంగా విధులు నిర్వహించిన ప్రతి ఒక్క అధికారిని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. .

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు.

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (నంది పత్రిక): మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు (గ్రీవెన్స్ డే)చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

శివనామస్మరణతో మహాశివరాత్రి అభిషేకం పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు

కేసముద్రం, ఫిబ్రవరి 15(నంది పత్రిక): కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని కాకతీయుల శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివనామ స్మరణతో దేవాలయ అర్చకులు వరంగంటి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సూరయ్య, పెద్దలు విజయపాల్ రెడ్డి, కాట్రపల్లి యువతతో కలిసి గోపా డివిజన్ అధ్యక్షులు

చిలువేరు సమ్మయ్య గౌడ్ అభిషేకం అర్చన చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్నేళ్లుగా ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆ మహాశివుడు, త్రినేత్రుడు ఆశీర్వాదం అందేలా తనతో పూజలు చేపించి, తనకు అండగా నిలుస్తున్న గ్రామ పెద్దలకు, యువతకు మహాశివరాత్రి శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వీరితో పాటు గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య, ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి, రావుల విజయపాల్ రెడ్డి, సామల నర్సయ్య, చాగంటి రాము, మోడెం రాజు, కొండపల్లి రాకేష్ రెడ్డి, పలుస రాకేష్ గౌడ్, శీలం మహేష్, చీకటి ప్రశాంత్, ఎదురబోయిన సునీల్, గుడ్ల శ్రీనివాస్, బూర రాజకుమార్, మొలకల విశాల్, యశ్వంత్, సంధ్య, సందేపాక వెంకన్న, బొంత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పూజావిధానం.



మంత్రాలయం పిబ్రవరి 14 (నందిదినపత్రిక ప్రతినిధి)

శివరాత్రి నాలుగు విధాలు. నిత్య శివరాత్రి ప్రత్రిరోజూ రాత్రి శివుడిని ఆరాధించడం. పక్ష శివరాత్రి పదిహేను తిథులలో చతుర్ధశి లయకారుడైన పరమ శివునికి అత్యంత ప్రీతికరమైనది. ఆరోజు చేసే శివారాధన పక్షశివరాత్రి. మాసశివరాత్రి, బహుళ పక్షంలో అమావాస్యకు ముందు వచ్చే చతుర్ధశి అంటే శివునికి మరింత అత్యంత ప్రీతికరమైనది మరియు శివపూజమ విశిష్టమైనది. అదే మాస శివరాత్రి. మహాశివరాత్రి మాఘమాసంలో బహుళపక్ష చతుర్ధశినాడే శివుడు అగ్ని లింగరూపంలో ఆవిర్భవించినట్లు పురాణాలు చెబుతూ ఉన్నాయి. ఇలా శివున్ని నాలుగు విధాలైన శివరాత్రులలో ఆరాధించడం అనంతమైన పుణ్యఫల దాయకం. ఈశివరాత్రులలో శివ అనేనామాన్ని ఉచ్ఛరించడమే మోక్షదాయకం. బ్రహ్మ వైవర్త పురాణంలో చెప్పబడినట్లుగా శివ అనే పేరులోని శి అనే అక్షరం పాపాలను హరింప జేస్తుంది. 'వ అనే అక్షరం ముక్తిని ప్రసాదిస్తుంది. శివ అంటే చాలు పాపాలన్నీ నశించి మోక్షం సిద్ధిస్తుంది. ఒక్క శివనామంలోనే ఇంత శక్తి ఉంటే, నాలుగు విధాల శివరాత్రులను జరుపుకుంటే లెక్కలేనంత ఫలం లభిస్తుందని శాస్త్ర వచనం. అయితే ఈనాలుగు ఆచరించ లేక పోయినా, కనీసం ఒక్క మహాశివరాత్రిని పాటించినా అన్ని శివరాత్రులను ఆచరించిన ఫలం లభిస్తుంది. ఒక్కశివరాత్రి వ్రతం సర్వపాపాలను హరించి, మోక్షాన్ని ప్రసాదిస్తుంది. మహా శివరాత్రి ఆచరణ విధానం. మహా శివరాత్రి రోజు పగలంతా ఉపవాసం ఉండి, రాత్రిపూట అభిషేకాలు, పూజలు చేయడంతో పాటు జాగరణ చేయాలని లింగ పురాణం చెబుతోంది. శివనామ స్మరణతో పగలు గడిపి, అభిషేకాలు, పూజలు రాత్రి చేయవలెను. రాత్రి నాలుగు ఝాములో నాలుగు రకాలైన అభిషేకాలు, పూజలు చేయాలి. మొదటి జాములో శివుడిని పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి, పులగాన్ని నైవేద్యంగా సమర్పించ వలెను.రెండవ జాములో పరమ శివుడిని పెరుగుతో అభిషేకించి తులసి దళములతో పూజించి పాయసాన్ని నైవేద్యం సమర్పించ వలెను. మూడవ జాములో శివ లింగాన్ని నెయ్యితో అభిషేకించి మారేడుదళములతో పూజించి నువ్వులతోవండిననైవేద్యంగా సమర్పించవలెను. నాలుగవ ఝాములో శివలింగాన్ని తేనెతో అభిషేకించి తుమ్మి పూలతో పూజించి, అన్నాన్ని నైవేద్యంగా సమర్పించవలెను. మహాశివరాత్రి నాడు పాటించ వలసిన మరో ప్రధానమైన విధి ఉపవాసం. భగవత్ప్రా సాదితమైన జ్ఞానామృతంతో ఆత్మప్రక్షాళన గావించుకుని శివసాన్నిధ్యంలో కామ, క్రోధ, లోభ, మోహాది విషయాలను త్యజించి శివ సాన్నిధ్యంతో వాసం చేయడమే ఉపవాసం. మహాశివరాత్రి నాడు ఆచరించ వలసిన మరో నియమం జాగరణ అంటే బుద్ధిని మెలుకువగా జాగృతావస్తాలో ఉంచడమే. అజ్ఞాన అంధకారంతో తలెత్తి మనమీద దాడిచేసే అరిషడ్వర్గాలను గుర్తించి, సావధానంలో మేల్కొని వానిని జయించాలని జాగరణలోని పరమార్థం. ఎవరిబుద్ధి మేల్కొని ఉంటుందో వారికి మరణ,జననాల పునరావృత్తి ఉండదు. అందువలన చిత్తశుద్ధితో జాగరణ చేయడంమోక్ష దాయకం.శివలింగం మూలం బ్రహ్మ స్వరూపము, మధ్య భాగం విష్ణు స్వరూపం, పైభాగం సదాశివ స్వరూపం, పానవట్టం గౌరీ స్వరూపం.

కనుక, శివలింగాన్ని పూజించినట్లైయితే, సృష్టి, స్థితి లయకారులైన బ్రహ్మ, విష్ణు మహేశ్వరులను ఆదిశక్తిని ఒకే సమయంలో పూజించినట్లు లెక్క.

మహాశివరాత్రి విశిష్టత ఏమిటి?

మంత్రాలయం పిబ్రవరి 15 (నందిదినపత్రిక ప్రతినిధి) లింగోద్భవ పురాణ కథ తెలుసా..? రాత్రి శివరాత్రి నాలుగు విధాలు. నిత్య శివరాత్రి ప్రత్రిరోజూ రాత్రి శివుడిని ఆరాధించడం. పక్ష శివరాత్రి పదిహేను తిథులలో చతుర్ధశి లయకారుడైనపరమ శివునికి అత్యంత ప్రీతికర మైనది. ఆరోజు చేసే శివా రాధన పక్షశివరాత్రి. మాసశివరాత్రి, బహుళ పక్షంలో అమావాస్యకు ముందు వచ్చే చతుర్ధశి అంటే శివునికి మరింత అత్యంత ప్రీతికరమైనది మరియు శివపూజకు విశిష్టమైనది. అదే మాసశివరాత్రి. మహాశివరాత్రి మాఘమాసంలో బహుళపక్ష చతుర్ధశినాడే శివుడు అగ్ని లింగరూపంలో ఆవిర్భవించి నట్లు పురాణాలు చెబుతూ ఉన్నాయి. ఇలా శివున్ని నాలుగు విధాలైన శివ రాత్రులలో ఆరాధించడం అనంతమైన పుణ్యఫల దాయకం. ఈశివరాత్రులలో శివనామాన్నిఉచ్ఛరించడమే మోక్షదాయకం. బ్రహ్మ వైవర్త పురాణంలో చెప్పబడినట్లుగా శివ అనే పేరులోని'శి- అనే అక్షరం పాపాలను హరింప జేస్తుంది. 'వ-అనే అక్షరం ముక్తిని ప్రసాదిస్తుంది. శివ అంటే చాలు పాపాలన్నీ నశించి మోక్షం సిద్ధిస్తుంది. ఒక్క శివనామంలోనే ఇంత శక్తి ఉంటే, నాలుగు విధాల శివరాత్రులను జరుపుకుంటే లెక్కలేనంత ఫలం లభిస్తుందని శాస్త్ర వచనం. అయితే ఈనాలుగు ఆచరించ లేక పోయినా, కనీసం ఒక్క మహాశివరాత్రిని పాటించినా అన్ని శివరాత్రులను ఆచరించిన ఫలం లభిస్తుంది. ఒక్కశివరాత్రి వ్రతం సర్వ పాపాలను హరించి, మోక్షాన్ని ప్రసాదిస్తుంది. మహాశివరాత్రి ఆచరణ విధానం. మహా శివరాత్రి రోజు పగలంతా ఉపవాసం ఉండి, రాత్రిపూట అభిషేకాలు, పూజలు చేయడంతో పాటు జాగరణ చేయాలని లింగ పురాణం చెబుతోంది. శివనామ స్మరణతో పగలు గడిపి, అభిషేకాలు, పూజలు రాత్రి చేయవలెను. రాత్రి నాలుగు ఝాములో నాలుగు రకాలైన అభిషేకాలు, పూజలు చేయాలి. మొదటి జాములో శివుడిని పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి, పులగాన్ని నైవేద్యంగా సమర్పించవలెను. రెండవ జాములో పరమశివుడిని పెరుగుతో అభిషేకించి తులసి దళములతో పూజించి పాయసాన్ని నైవేద్యంగా సమర్పించ వలెను. మూడవ జాములో శివలింగాన్ని నెయ్యితో అభిషేకించి మారేడుదళములతోపూజించి నువ్వులతోవండిననైవేద్యంగా సమర్పించవలెను. నాల్గవ జాములో శివలింగాన్ని తేనెతో అభిషేకించి తుమ్మి పూలతో పూజించి, అన్నాన్ని నైవేద్యంగా సమర్పించ వలెను.మహాశివరాత్రి నాడు పాటించ వలసిన మరో ప్రధానమైన విధి ఉపవాసం. భగవత్ప్రా సాదితమైన జ్ఞానామృతంతో ఆత్మప్రక్షాళన గావించుకునిశివసాన్నిధ్యంలో కామ, క్రోధ, లోభ, మోహాది విషయాలను త్యజించి శివ సాన్నిధ్యంతో వాసం చేయడమే ఉపవాసం. మహాశివరాత్రి నాడు ఆచరించ వలసిన మరో నియమం జాగరణ అంటే బుద్ధిని మెలుకువగా జాగృతావస్తాలో ఉంచడమే. అజ్ఞాన అంధకారంతో తలెత్తి మనమీద దాడిచేసే అరి షడ్వర్గాలను గుర్తించి, సావధానంలో మేల్కొని వానిని జయించాలని జాగరణలోని పరమార్థం. ఎవరిబుద్ధి మేల్కొని ఉంటుందో వారికి మరణ, జననాల పునరావృత్తి ఉండదు. అందువలన చిత్తశుద్ధితో జాగరణ చేయడం మోక్ష దాయకం. శివలింగం మూలం బ్రహ్మ స్వరూపం, మధ్యభాగం విష్ణు స్వరూపం, పైభాగం సదాశివ స్వరూపం, పానవట్టం గౌరీ స్వరూపం. కనుక, శివలింగాన్ని పూజించినట్లు అయితే, సృష్టి, స్థితి లయ కారులైన బ్రహ్మ, విష్ణు మహేశ్వరులను ఆదిశక్తిని ఒకే సమయంలో పూజించినట్లు లెక్క.



యాగంటిలో రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు

బనగానపల్లె ఫిబ్రవరి 15నందిపత్రిక శివరాత్రి సందర్భంగా యాగంటి పుణ్యక్షేత్రంలో రెడ్ క్రాస్ సొసైటీ మరియు గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి.బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహులు తహసీల్దార్ మరియు మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు నారాయణరెడ్డి , బనగానపల్లె పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ప్రవీణ్ కుమార్ సబ్ ఇన్స్ పెక్టర్లు దుగ్గి రెడ్డి , కల్పన , జిల్లా ప్రస్తుత కార్యవర్గ సభ్యులు నరసింహమూర్తి , మాజీ కార్యవర్గ సభ్యులు నాగరాజు బనగానపల్లె మండల రెడ్ క్రాస్ చైర్మన్ సైఫుల్లా, వైస్ చైర్మన్ హనుమంతు, సెక్రటరీ అమీర్ బాషా, రెడ్ క్రాస్ సభ్యులు మరియు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

భారత్ బౌలర్ల ధాటికి పాక్ విలవిల.. 34 పరుగులకే 4 వికెట్లు డౌన్!

కొలంబో వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. భారత్ నిర్దేశించిన 176 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. భారత పేసర్ల నిప్పులు చెరిగే బంతులకు సమాధానం చెప్పలేక కేవలం 34 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

అప్పుల ఊభి నుండి.. అభివృద్ధి వైపు..

రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి కి పునాది లాంటిది ఎపి బడ్జెట్ ప్రజలందరూ మెచ్చే విధంగా గొప్పగా ఉందన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి

నూజివీడు/ఏలూరు చీఫ్ బ్యూరో/ఫిబ్రవరి15 నంది పత్రిక

నూజివీడు మంత్రివర్యుల కార్యాలయంలో 2026-2027 ఎ, పి,బడ్జెట్ అంచనా ద్వారా రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో అనే దాని పై పత్రికా సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారధి మాట్లాడుతూ– సమపాళ్ళలో అభివృద్ధి, సంక్షేమానికి బడ్జెట్ కేటాయించిన కూటమి ప్రభుత్వం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు ఘనమైన కేటాయింపులు చేసిన గొప్ప బడ్జెట్ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లతో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు బడ్జెట్ ఒక వరం అని తెలిపారు.– రోడ్లు, పోర్టు, ఎయిర్పోర్ట్ లకు 13వేల కోట్ల కేటాయింపు శు భపరిణామన్నారు.రాష్ట్రం రెట్టింపు వేగంతో అభివృద్ధిని సాధిస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు వలన నిన్నటి వరకు అప్పుల ఊభిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు పరుగుల తీసేలా ఈ బడ్జెట్ ఉందని మంత్రివర్యులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కేటాయింపుల వివరాలను నిశితంగా పరిశీలించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను ఈ బడ్జెట్ ద్వారా మరింత వేగంగా చేరువ అవ్వొచ్చని తన విశ్వాసాన్ని తెలిపారు. ఆర్థిక శాఖామంత్రి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కేటాయింపులు చేశారని తెలిపారు. 3,32,205 కోట్ల రూపాయల బడ్జెట్ ను అన్ని రంగాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తూ కూర్పు చేశారని రాష్ట్ర చరిత్రలోనే ఇది గొప్ప బడ్జెట్ అన్నారు. రాష్ట్ర పరిధిలోని జిల్లాల నీటి పారుదల ప్రాజెక్టులకు భారీగా నిధుల కేటాయింపు ద్వారా త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తి అవుతాయని తద్వారా రైతాంగం అంతా సంతోషంగా పంటలు సకాలంలో పండించి ఆర్థికంగా బలపడతారని తద్వారా రాష్ట్ర ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారు ఈ కేటాయింపుల కోసం గతంలో కూడా పలుదఫాలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ఇరువురు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సాగు నీటికి ఎక్కువ మొత్తంలో కేటాయించారన్నారు. సాగునీటి ప్రాజెక్టులతో పాటు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోర్టులు పనులు నిరంతరాయంగా సాగేందుకు ప్రభుత్వం పెద్ద ఉపశమనమే కల్పించింది. పోర్టు నిర్మాణానికి నిధుల సేకరణ నిమిత్తం ప్రభుత్వం గరిష్టంగా 3,884.70 కోట్ల మేర పూచీకత్తును కానసాగిస్తోంది. అందుకు తాజా బడ్జెట్ గణాంకాలు స్పష్టం చేసినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రంలోని అన్ని కీలక రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూనే.. అమరావతి నిర్మాణంకు ఆరువేల కోట్లు.. రోడ్లు, పోర్టు, ఎయిర్పోర్ట్ ల నిర్మాణం కోసం 13,546 కోట్లు, విద్యుత్ రంగానికి 13,934 కోట్లు, వీబీ జీ రామ్ జీ'కి 8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి 5,451 కోట్లు, పరిశ్రమలకు 3,161 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్'కు 1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు 4,000 కోట్లు. జల్ జీవన్'కు 4,000 కోట్లు కేటాయింపులు జరిగాయని గుర్తు చేశారు. ఇక సంక్షేమ పథకాల కోసం ఎన్టీఆర్ భరోసాకు 27,719 కోట్లు, వివిధ బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి 2,320 కోట్లు, స్త్రీశక్తి కి1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ కు 600 కోట్లు, తల్లికి వందనంకు 9,668 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమంకు 4,581 కోట్లు,

ఉపకార వేతనాలకు 3,836 కోట్లు.. ఇలా పలు పథకాలకు పేదలకు లబ్ది చేకూరేలా కేటాయింపు జరిగినట్టు తెలిపారు. వ్యవసాయం– నీటి పారుదలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు 6,600 కోట్లు, పోలవరం కు 6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు 1,927 కోట్లు కేటాయించారని అన్నారు. .కేంద్ర బడ్జెట్ ద్వారా ప్రధాని మోదీ వికసిత్ భారత్ కు మార్గం సుగమం అవ్వగా.. రాష్ట్ర బడ్జెట్ చంద్రబాబు నాయుడు విజన్ ను స్పష్టం చేస్తూ.. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను మరింత వేగంగా చేరేందుకు అవకాశం కల్పించిందని అన్నారు.పోలవరం ప్రాజెక్ట్2027 సంవత్సరం ఆఖరికి పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని తద్వారా రాష్ట్ర ప్రజలు రైతాంగం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. కొన్ని లక్షల ఎకరాల సాగులోకి వస్తాయని అన్నారు.గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఇళ్లకు కూడా బడ్జెట్ కేటాయించమని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి మంచి చూసనలు,సలహాలు ఇవ్వాలిగాని బురద జల్లే పనిలో ఉండడం మన దురదృష్టం అన్నారు.నూజివీడు నియోజక వర్గాన్ని పట్టణాన్ని మరిన్ని నిధులు తెచ్చి ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని అన్నారు.

దేవులపల్లి రమేశ్ కు రవీంద్ర భారతిలో సన్మానం

సిద్దిపేట,ఫిబ్రవరి15, హైదరాబాద్ రవీంద్రభారతిలో విమల సాహితీ సమితి,తెలంగాణ సాంస్కృతిక శాఖ,సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా.జెల్ది విద్యాధర్,సిరికొండ నరసింహారావు, రచించిన "యుద్ధం శాంతి "పుస్తక ఆవిష్కరణలో నంగునూర్ మండలనికి చెందిన రచయిత, కవి దేవులపల్లి రమేశ్,దేశామా నీకు ఇదేవందనం అనే కవిత గానం చేసినందుకు గాను సాహిత్య సేవలు అందించినందుకు ముఖ్యఅతిధి పద్మ శ్రీ కులకలూరి ఇనాక్, డాక్టర్ గోరేటి వెంకన్న, డా. బిక్కికృష్ణ,డా.రాధా కుసుమ, చేతుల మీదుగాహైదరాబాద్ రవీంద్రభారతిలో దేవులపల్లి రమేశ్,ఘనంగా సన్మానించారు. కవి రమేశ్ మాట్లాడుతూ.తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు భాష గొప్ప తనం మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.నాళేశ్వర శంకరం, శిఖామణి, కవులు,రచయితలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి, 15(నంది పత్రిక):– నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ 'విజన్ బడ్జెట్'

మైనార్టీల సంక్షేమానికి రూ. 6,090 కోట్లు, న్యాయ వ్యవస్థకు రూ. 349 కోట్లు కేటాయింపు

రూ. 3,32,205 కోట్లతో చారిత్రాత్మక బడ్జెట్: మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 15 (నంది పత్రిక)

నంద్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం గణాంకాల పుస్తకం కాదని, ఇది కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే "విజన్ డాక్యుమెంట్" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రూ. 3,32,205 కోట్లతో భారీ బడ్జెట్‌ను రూపొందించిన ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి గారికి అభినందనలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనుల కోసం (మూలధన వ్యయం) రూ. 53,915 కోట్లు కేటాయించడం జరిగిందని. విజన్ 2047 లక్ష్యంగా, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన అభివృద్ధికి ఈ బడ్జెట్ పునాది వేస్తుందని అన్నారు. మొత్తం సంక్షేమ రంగానికి అత్యధికంగా రూ. 91,527 కోట్లు కేటాయించారని. మైనార్టీల సంక్షేమానికి రూ. 6,090 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ. 51,021 కోట్లు, ఎస్సీలకు రూ. 20,644 కోట్లు, మరియు ఎస్టీలకు రూ. 9,190 కోట్లు కేటాయించి సామాజిక న్యాయాన్ని కాపాడారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ. 27,719 కోట్లు కేటాయించడం ద్వారా వృద్ధులకు, పేదలకు అండగా నిలిచామన్నారు. కోర్టు భవనాలు, నివాస గృహాల నిర్మాణానికి రూ. 349 కోట్లు కేటాయించడమే కాకుండా, 100 కొత్త కోర్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపామని . అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 6,600 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీకి రూ. 11,000 కోట్లు కేటాయించామన్నారు. పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ. 19,306 కోట్లు కేటాయించి సామాన్యుడికి నాణ్యమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 12.3% వడ్డీతో అప్పులు చేసి రాష్ట్రాన్ని కష్టాల్లోకి నెడితే, మన కూటమి ప్రభుత్వం దానిని 9%కి తగ్గించి ఆర్థిక భారాన్ని తగ్గించిందని. అంతేకాకుండా, ఇప్పటివరకు వివిధ విభాగాల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు భరోసానిచ్చామని మంత్రి ఫరూక్ గారు స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి వంటిదని, ప్రతి వర్గపు ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా రూపొందించబడిందని మంత్రి ఫరూక్ తెలిపారు

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో శివనామస్మరణతో మారుమోగిన శ్రీ సాంబశివ సామూహిక దేవాలయం

-ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు

అలాగే ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు - కోటేశ్వర్ రావు

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 15 జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ సామూహిక దేవాలయం శివనామ స్మరణతో మారుమోగింది. ఆదివారం శివరాత్రి కావడంతో భక్తులంతా ఉదయాన్నే స్నానమాచరించి దేవాలయాన్ని దర్శించుకోవడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులంతా ఉపవాస దీక్షలతో, భక్తి, శ్రద్ధలతో ఆ పార్వతీ-పరమేశ్వరులకు అర్చనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. కాగా మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-కోటేశ్వర్ రావు దంపతులు పార్వతీ పరమేశ్వరులకు హోమాన్ని నిర్వహించి..పుస్తెలు, మట్టెలు, పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. దేవాలయ అర్చకులు భైరవపట్ల వెంకటేశ్వర శర్మ శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు. భక్తులంతా శివపార్వతుల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. అనంతరం సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడుతూ. శివరాత్రి పర్వదినం గురించి ప్రజలకు వివరించారు. శివ అంటే శివుడు అని, రాత్రి అంటే పార్వతీదేవి అని, వీరిద్దరికీ వివాహమైన రాత్రే శివరాత్రి అని తెలిపారు. వీరికి పూర్వం వివాహమైన దంపతులు పురాణాలలో కనిపించరని, అందుకే పార్వతీ-పరమేశ్వరులను ఆదిదంపతులం టారన్నారు. వీరి కళ్యాణం జగత్ కళ్యాణానికి నాంది అయినది కాబట్టే శివరాత్రి విశ్వానికంతటికి పర్వదినం అయిందన్నారు. అంతేకాదు తమలో ఎవరు గొప్ప అనే విషయంలో బ్రహ్మ, విష్ణువులకు మధ్య వాగ్వాదం జరిగినప్పుడు పరమేశ్వరుడు తేజోలింగముగా ఉద్భవించి, వారికి జ్ఞానోపదేశం చేసినది కూడా ఈ శివరాత్రి నాడే..అందుకే మాఘ బహుళ చతుర్దశి తిథి నాడు అర్ధరాత్రి సమయాన్ని లింగోద్భవ కాలంగా భావించి..శివరాధనలు, శివార్చనలు చేయడం ద్వారా మనకు శివ పార్వతుల అనుగ్రహం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహంతో గ్రామ ప్రజలంతా..సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో, కలిసిమెలిసి సుఖంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. మొగుళ్ళపల్లి గ్రామం సుభిక్షంగా ఉండాలని, అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్లేలా, ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు తీసుకువచ్చేలా తమకు శక్తిని ప్రసాదించమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

తెలుగు రాష్ట్రాల్లో మత విద్వేషాలకు చోటు లేదు

- మేడారం కోవా బన్ ఉదంతంలో యావత్ హిందూ సమాజం వలీకి అండగా నిలవడం హర్షణీయం

- మత సామరస్యం వెల్లివిరిసేలా కూటమి పాలన

- కోవా బన్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం సహకారమందించాలి

- ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లి

- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కోవ బన్ను పరిశ్రమ కొరకు వలి & మిత్ర బృందానికి షిబ్లీ గారి చేతుల మీదుగా రూ. 50 వేలు సహాయం

విజయవాడ ఫిబ్రవరి 15 నంది పత్రిక: తెలుగు రాష్ట్రాల్లో మత విద్వేషాలకు స్థానం లేదని ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లి తెలిపారు. ఇటీవల మేడారం జాతర సందర్భంగా కొందరు మీడియా ప్రతినిధులచే వేధింపులకు గురైన కోవా బన్ విక్రేత వలీకి యావత్ హిందూ సమాజం అండగా నిలవడం నిజంగా హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. నంద్యాల జిల్లా వెలుగోడుకు చెందిన వలీ, జావేద్, హుస్సేన్ తదితరులు ఆదివారం నగరంలోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయానికి విచ్చేశారు. వలీకి అండగా ఉంటామని, కోవా బన్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహకారం లభించేలా కృషి చేస్తామని ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లి ఈ సందర్భంగా వలీ తదితరులకు భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వ భాగస్వాములైన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు వలీకి ఎదురైన అవమానం పట్ల విచారం వ్యక్తం చేసి, సంఘీభావం తెలియజేశారని షుబ్లి పేర్కొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన నేత కొణిదెల నాగబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితర ముఖ్య నేతలు మేడారం ఉదంతం పట్ల విచారం వ్యక్తం చేసి, వలీకి అండగా ఉంటామని హామీ ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో మత సామరస్యంతో విలసిల్లుతోందని, అన్ని వర్గాల ప్రజలు శాంతి, సౌహార్ద వాతావరణంలో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఫారూఖ్ షుబ్లి వెల్లడించారు. కోవా బన్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కోవ బన్ను పరిశ్రమకు వలీ & అతని మిత్ర బృందానికి షిబ్లీ గారి చేతుల మీదుగా రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.

కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా.. మెజారిటీ సాధించిన బీజేపీ

తెలంగాణలో తొలిసారిగా ఒక మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరడం ఖాయమైంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నగరపాలక సంస్థలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ, తాజాగా ఐదుగురు కార్పొరేటర్ల చేరికతో కార్పొరేషన్‌లో సంపూర్ణ మెజారిటీ సాధించింది. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను కైవసం చేసుకునేందుకు మార్గం సుగమమైంది. కరీంనగర్ కార్పొరేషన్‌లోని మొత్తం 66 డివిజన్లకు ఎన్నికలు జరగ్గా, బీజేపీ 30 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 సీట్లు గెలుచుకోగా, మిగిలిన స్థానాల్లో ఎంఐఎం, ఏఐఎఫ్‌బీ, స్వతంత్రులు విజయం సాధించారు. అయితే, మేయర్ పీఠానికి అవసరమైన 35 మంది సభ్యుల మద్దతు కోసం బీజేపీ ప్రయత్నాలు ఫలించాయి. తాజాగా ఒక స్వతంత్ర, ఒక ఏఐఎఫ్‌బీ, ఇద్దరు బీజేపీ రెబల్స్, మరో స్వతంత్ర అభ్యర్థి సహా మొత్తం ఐదుగురు కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సమక్షంలో వీరు పార్టీ కండువా కప్పుకున్నారు.

పులిని బతకనివ్వండి!

పెద్దపులి పరిస్థితి కూడా ఇలాగే తయారైందనిపిస్తున్నది. వాటి ఆవాసాలు ధ్వంసమైపోయి అడివంటూ మిగలకపోయేసరికి దిక్కుతోచక వందల కిలోమీటర్లు నడిచి, తలదాచుకునే చోటు కోసం వెతుక్కుంటూ వస్తున్నాయి. తినడానికి తిండి లేక కాలే కడుపుతో అడవిని వెతుక్కుంటూ గ్రామాల వైపు నడిచి వస్తున్నాయి. వాటి ప్రయాణం మధ్యలో తగిలే జనావాసాలు, పంట పొలాలు, మానవ సంచారం... వాటిని మరింత ఆందోళనకు, భయానికి గురిచేస్తున్నాయి. మనిషి శాకాహారం తినగలిగి కూడా రోజూ కోట్ల కొద్దీ కోళ్లు, మేకలను తన ఆహారం కోసం హతమారుస్తున్నాడు. మాంసాహార జీవి అయిన పెద్దపులి మాత్రం ఏం చేస్తుంది?! ఆకలి తీర్చుకోవడానికి, తనకు ఎదురైన జంతువులను వేటాడుతున్నది. తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. మనిషి తనకు హఠాత్తుగా ఎదురుపడితేనో లేదా తనకు హాని చేయజూస్తేనో ఆత్మరక్షణార్థం ఎదురు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. రోజురోజుకూ అటవీ విస్తీర్ణం తగ్గిపోతుంటే, అడవులన్నీ పోడుగా మారిపోతుంటే, వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పెట్టి విచ్చలవిడిగా అటవీ ప్రాణుల్ని చంపి తింటుంటే పులులకు తినడానికి తిండి లేక సంచారం మొదలుపెట్టాయి. ఆహార పిరమిడ్‌లో పై భాగంలో పులి ఉంటుంది, అది బతికితేనే అడవి చల్లగా ఉంటుంది, అడవిలో సమతుల్యత ఉంటుంది... పర్యావరణం నిలబడుతుంది. అలాంటి అడవుల్ని రోజురోజుకూ ధ్వంసం చేస్తూ కొంత మంది ఆ భూముల్ని ఆక్రమిస్తుంటే ఒక మంత్రేమో, ఆ భూములకు పట్టాలిస్తాను అంటాడు! అటవీ శాఖ మంత్రేమో అడవులు నరక వద్దంటాడు. ఒకే ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి ఇది. మనం తరచూ చూస్తున్న చోద్యమే! మహారాష్ట్రలోని తడోబా, ముఖ్యంగా తిప్పేశ్వర్ అటవీ ప్రాంతాల వరకు మనం వెళ్లి చూడగలిగితే అక్కడ పెరుగుతున్న రిసార్టులతో పాటు గ్రామాలకు గ్రామాలే అడవిని ఆక్రమిస్తున్న వైనం మనకు కనిపిస్తుంది. తిప్పేశ్వర్ కేవలం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న చిన్న అడవి. అక్కడ ఈ పెద్దపులులు తలదాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. నానాటికీ కుంచించుకుపోతున్న అడవితో వాటికి నిలువనీడ లేక ప్రాదేశిక తగాదాలతో వాటిలో అవి పోరాటాలు చేసి, ఓడిన పులులు తాము తల దాచుకునే స్థలం కోసం వలసబాట పడుతున్నాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించినా అవి బతకడానికి అడవంటూ మిగిలితే కదా! ఒక పులి 600 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి పరిసరాలకు చేరుకున్న వైనం మీరు వినే ఉంటారు! సురక్షితంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆ పులిని విశాఖ జూకు తరలించిన విషయం విని సంతోషించాను. ఎందుకంటే దాన్ని రక్తం మరిగిన పులి అనో.. ప్రమాదకారి అనో ముద్ర వేసి చంపలేదు. ఇప్పుడు పడుతున్న ఆందోళన అంతా జనగామ, సిద్దిపేట ప్రాంతాల్లో తిరుగుతున్న పులి గురించి. దానినే ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రమాదకారి అని, రక్తం మరిగిన పులి అని రకరకాలుగా ఆకతాయితనంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకసారి ఆ పులిని ప్రమాదకారిగానో లేదా మనుషుల్ని తినేదిగానో ముద్ర వేస్తే దాని కథ ముగిసిపోయినట్టే! మత్తు తూటాతో నిద్రపుచ్చి పెద్దపులిని సంరక్షించాల్సిన చేతులే, దాన్ని పట్టుకోవడం మా వల్ల కాదు అని చేతులెత్తేస్తే... రేపు జరగబోయేది ఇదే!

ఈ మధ్య మహారాష్ట్ర అసెంబ్లీలోనైతే ఒక మంత్రి చిరుత పులి వేషంలో వచ్చి, 'అవి జన జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి, వాటిని చంపేయండి' అని బహిరంగంగా అనడం ఆందోళనకరం. నిజంగా వాటిపై ఏదో ఒక ముద్ర వేసి చంపే హక్కు మనిషికి ఉందా? ఈ భూమిపై ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా బతికే హక్కు ఉంది. కానీ మనిషి ఏదో ఒక ముద్ర వేసి వాటిని చంపజూడడం ఎంతవరకు న్యాయం? వాటి నోటికాడి కూడు లాగేసుకుంటూ వాటి ఆవాసాలను ధ్వంసం చేశాక ఆ అసహాయ జీవులు మాత్రం ఏం చేస్తాయి? వీధి కుక్కలు, కోతుల గురించి మాట్లాడే జంతు ప్రేమికుల గొంతు, పులి పట్ల ఎందుకు మూగబోయింది? కుక్కలు, కోతులు మాత్రమే జంతువులా? మనిషి వల్ల రోజూ అనేక రకాల జీవజాతులు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పులి రీవీకి, రాజసానికి, అందమైన మేని ఛాయకు పెట్టింది పేరు. అన్నిటికంటే ముఖ్యంగా స్వేచ్ఛకు ప్రతీక. దానిని జూలలో సంరక్షణ పేరిట బంధించకండి. స్వేచ్ఛగా అడవులలో తిరగనివ్వండి. పులి అడుగుల సవ్వడి వినిపించని అడవులు శ్మశానంతో సమానం. ఆ అందమైన జంతువును బతకనివ్వండి. అడవిని సంరక్షించాలని, జంతువుల్ని రక్షించాలని కలలు కని ఫారెస్ట్ ఆఫీసర్లుగా మారిన నిజాయితీ గల అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇవ్వండి, అడవుల విస్తీర్ణాన్ని కాపాడండి. కవ్వాల్, నల్లమల అడవుల్లో పులిగర్జన వినిపించనీయండి!!

బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను.. మళ్లీ పురోగతి పట్టించేలా ఈ బడ్జెట్ ఉందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. భారత శతాబ్ది ఉత్సవాల నాటికి ఏపీ అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో (విజన్-2047) ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జనసేన నేత, మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ కూడా పాల్గొని.. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని ఎలా సమతుల్యం చేస్తోందో వివరించారు.

ఇది గణాంకాల పుస్తకం కాదు.. ప్రజల జీవిత రేఖ:

ఎమ్మెల్యే గణబాబు బడ్జెట్‌పై ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఈ బడ్జెట్ కేవలం అంకెలతో కూడిన పుస్తకం కాదు, ఇది కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఒక బ్లూ ప్రింట్. మాటల కోసం కాకుండా,

చేతల్లో ప్రగతిని చూపించే విజన్ డాక్యుమెంట్ ఇది.' అని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి నేతలు ఈ సందర్భంగా బడ్జెట్‌లోని కీలక అంశాలను ప్రస్తావించారు. సుమారు రూ. 3.32 లక్షల కోట్లతో కూడిన భారీ బడ్జెట్‌గా పేర్కొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళా సంక్షేమం కోసం దాదాపు రూ. 91,527 కోట్లు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు.

రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో పాటు విద్యా రంగానికి (రూ. 32,308 కోట్లు) అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు.

శివనామస్మరణతో మారుమోగుతున్న పుణ్యక్షేత్రాలు..

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రంలోని ప్రధాన వీధిలో గంగాధర మండపం వద్ద అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభపై ఆదిదంపతులు ఊరేగుతుండగా, భక్తులు శివనామ స్మరణతో పులకించిపోయారు. అనంతరం అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లకు నందివాహన సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నందివాహనంపై కొలువుదీరిన స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. క్షేత్రంలోని ప్రధాన వీధులన్నీ 'ఓం నమః శివాయ' మంత్రంతో మారుమోగిపోయాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఏలూరు జిల్లా కైకలూరులో.. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో వెలసిన శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటున్నారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిదిండి శివనామస్మరణతో మారుమోగుతోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జాగారం కోసం దేవస్థానం కమిటీ భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. అలాగే, కోనేరు వద్ద భక్తులు తమ పితృదేవతలకు పిండ ప్రదానాలు (పితృతర్పణం) నిర్వహించారు.

అనంతపురంలో 18 వేల బాన లింగాలకు అభిషేకం.. అనంతపురంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన శివ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉజ్జయినిలోని నర్మదా నది నుండి సేకరించిన 18,000 బాన లింగాలను ఇక్కడ ప్రతిష్టించారు. భక్తులందరికీ ఈ లింగాలకు అభిషేకం చేసుకునే అరుదైన అవకాశాన్ని కల్పించారు. ఏపీఐఐసీ (ఝార్ఖండ్) డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు బాన లింగంతో పాటు అభిషేకం కిట్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అరుణాచలం నుండి తీసుకొచ్చిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రేపు ఉదయం వరకూ కళ్యాణోత్సవం, రుద్ర హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రంలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇక్కడ ఉన్న శివాలయంలో భక్తుల జాగారం కోసం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు. మర్రిమాను నీడలో వేలాది మంది భక్తులు జాగారం చేస్తున్నారు. అన్ని క్షేత్రాల్లోనూ తొక్కిసలాట జరగకుండా వాలంటీర్ వ్యవస్థ, పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు.

పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను: పవన్ కళ్యాణ్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 ప్రముఖ శైవ క్షేత్రాల్లో ప్రభుత్వం అధికారికంగా శివరాత్రి వేడుకలను నిర్వహిస్తోందని, ఇది తమ ప్రభుత్వ భక్తి భావానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గంలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాం. కోటప్పకొండ భక్తుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ మార్గం రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం.' అని పవన్ తెలిపారు.

ఆలయాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు

ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని చిన్న, పెద్ద ఆలయాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. 'ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఆ పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను.' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ భక్తులందరికీ.. పవన్ కళ్యాణ్ మరోసారి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

యూరియా బుకింగ్ కోసం రైతన్నల 'యాప్' సోపాలు

వెల్దండ ఫిబ్రవరి 14 ప్రతినిధి రామానుజన్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అందించే ఏరియా బస్తాల కోసం ముందస్తుగా బుకింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్మార్ట్ ఫోన్ లో ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన లేని రైతన్నలు దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం యూరియా బుకింగ్ చేసుకోవాలని సింగల్ విండో, వ్యవసాయ అధికారులు సమాచారం అందజేశారు. ఈ మేరకు ఆ సమయానికి అరగంట ముందు నుంచి కొంతమంది రైతులు బుకింగ్ చేసుకోవడానికి ఎదురుచూడటం ప్రారంభించారు. కానీ వెల్దండకు మంజూరైన 690 బస్తాలు వెంటనే ఒక్క నిమిషంలోపే బుకింగ్ అయిపోవడంతో రైతులు ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా కాకుండా పాత పద్ధతిలోని యూరియా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.

గుండాల శివాలయంలో సీఐ ప్రత్యేక పూజలు

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. దంపతులను అర్చకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు.

వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ

వాసవి క్లబ్ ,వనితా క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామాంజనేయులు : వెల్దండ మండలం గుండాల గ్రామంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి అనిత కృష్ణ, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వాసవి వనిత క్లబ్ ల నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసం అరవింద్ ,శ్రీదేవి , కోశాధికారి పూరి అనిల్ కుమార్ లక్ష్మీప్రసన్న, కమిటీ సభ్యులు బాదం జగదీశ్వర్ శశికళ, బిక్కుమాండ్ల రాజు సరిత, పూరి రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీర బ్రహ్మంగారి కల్యాణోత్సవం

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, బ్రహ్మగిరి దేవాలయ 34 వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి పవిత్ర అభిషేకం నిర్వహించి, గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తం లో మాత గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రహ్మంగారి, గోవిందమల వివాహ మహోత్సవం భక్తి , యోగమార్గంలో జరిగిన పవిత్రమైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య, కమిటీ సభ్యులు మిరియాల రాజయ్య, కాసోజు పాండు చారి,కృష్ణయ్య చారి, పురుషోత్తం చారి, రామాచారి , నాయకులు కాసారం వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి ప్రవీణ్, గుద్దేటి ప్రభాకర్, జంగిలి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com